




R.N.I. No. APTEL/2013/48712

ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక

email : lakshyam2013@gmail.com

ఎడిటర్ ఇన్ చీఫ్ - మధుసూదనరావు చల్లా








ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి : 12 సంచిక : 165 మంగళవారం 22-07-2025 పేజీలు : 8 వెల :3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only


# ఉచిత బస్సు పథకంలో 'జీరో ఫేర్ టికెట్'

**అమరావతి, జూలై 21 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** ఆగస్టు 15 నుంచి మహిళలకు అమలు చేయనున్న ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకంలో మహిళలకు 'జీరో ఫేర్ టికెట్' ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఎక్కడ నుంచి ఎక్కడకు ప్రయాణం చేస్తున్నారు... ఉచిత ప్రయాణంతో ఎంతమేర వారికి డబ్బులు ఆదా అయ్యాయి... 100 శాతం ప్రభుత్వం ఇస్తున్న రాయితీ... వంటి వివరాలు ఆ టిక్కెట్‌లో పొందుపరచాలని చెప్పారు. జీరో ఫేర్ టిక్కెట్ ఇవ్వడం ద్వారా ఎంత లబ్ధిపొందారనే విషయం రాష్ట్రంలోని మహిళా ప్రయాణికులు అందరికీ సులభంగా తెలుస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఇందుకు సంబంధించి సాఫ్ట్‌వేర్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సోమవారం సచివాలయంలో మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకంపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంతో ఏ ఏ రాష్ట్రాలకు ఆర్థికంగా ఎంత భారం పడింది... మన రాష్ట్రంలో ఎంత వ్యయం కానుందనే అంశాలపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. ఎట్టిపరిస్థితుల్లో పథకాన్ని ఆగస్టు 15 నుంచి సమర్ధవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.



- టిక్కెట్లపై మహిళలకు ప్రభుత్వం ఇస్తున్న రాయితీ వివరాలు
- ఇకపై ఏసీ ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే కొనుగోలు
- సొంతంగా విద్యుత్ ఉత్పత్తి-చార్జింగ్ స్టేషన్లతోనే స్వయంసమృద్ధి
- ఆగస్ట్ 15 నుంచి పథకం అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం

**ఆర్టీసీని లాభాల బాట పట్టించండి**

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం త్వరలో అమలు చేస్తున్నందున ఆర్టీసీకి భారం కాకుండా... ఇతర ఆదాయ మార్గాలు పెంపొందించుకోవడం, నిర్వహణా వ్యయం తగ్గించుకోవడం ద్వారా సంస్థను లాభాల బాట పట్టించాలని ముఖ్యమంత్రి సూచించారు. లాభాల ఆర్జనకు ఎలాంటి మార్గాలున్నాయి.. ఎటువంటి విధానాలు తీసుకురావాలి... అనే దానిపై ఒక కార్యాచరణ రూపొందించాలన్నారు. మరోవైపు రాష్ట్రంలో ఇకపై ఏసీ ఎలక్ట్రానిక్ బస్సులు మాత్రమే కొనుగోలు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రస్తుతం ఉన్నవాటిని ఎలక్ట్రికల్ బస్సులుగా మారిస్తే నిర్వహణా వ్యయం తగ్గుతుందని... అలాగే ఇందుకు అవసరమయ్యే విద్యుత్‌ను సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ డిపోల్లోనూ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసే అంశంపైనా అధ్యయనం చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పియూష్‌కుమార్, రోడ్లు భవనాలశాఖ ముఖ్యకార్యదర్శి కాంతీలాల్ దండే ఆర్టీసీ ఎండీ & వైస్ చైర్మన్ ద్వారకాతిరుమలరావు పాల్గొన్నారు.



# ఆపరేషన్ సింధూర్‌పై కేంద్రం కీలక వ్యూహం

## పార్లమెంట్‌లో ప్రధాని కార్యాలయంలో కీలక భేటీ

**న్యూఢిల్లీ, జులై 21 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** పార్లమెంట్ వర్షాకల సమావేశాలలో తాజాగా నెలకొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని కార్యాలయంలో మంగళవారం కీలక సమీక్షా సమావేశం జరిగింది. భేటీకి ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షత వహించారు. సమావేశానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర న్యాయమంత్రి కిరణ్ రిజిజు, మాజీ మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సమావేశంలో పార్లమెంట్‌లో పార్టీ దృష్టికి తీసుకురావాల్సిన కీలక విషయాలు, నిర్ధారించాల్సిన వ్యూహాలపై చర్చ జరిగింది. ఇటీవలి కాలంలో ప్రతిపక్షాల దూకుడు, తమ దెబ్బకు తాళలేక ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్న సందర్భాలపై సమీక్షించారు. దీనిలో భాగంగా వచ్చే వారం లోక్‌సభలో చర్చకు రానున్న ఆపరేషన్ సింధూర్ అంశంపై ప్రత్యేకంగా దృష్టిసారించారు. దీనికి సంబంధించి వివరణాత్మకంగా సభ్యులను సిద్ధం చేయాలని, ప్రతిపక్షాల దాడులకు సమర్ధవంతంగా ప్రతిఉత్తరాలు ఇవ్వాలని నిర్ణయించారు.

అలాగే అభివృద్ధి, సంక్షేమ పథకాలు, బడ్జెట్ విధానాలను పార్లమెంట్‌లో సమర్థంగా ప్రస్తావిస్తూ ప్రజల మద్దతు పెంచుకునేలా వ్యూహం రూపొందించనున్నారు. సమావేశం అనంతరం పలువురు నేతలు పార్లమెంట్ ప్రాంగణంలో పార్టీ ఎంపీలతో ప్రత్యేకంగా చర్చలు జరిపినట్లు సమాచారం. ఇటీవల వచ్చిన విమర్శలు, సోషల్ మీడియా ప్రచారం, పశ్చిమ బెంగాల్, కేరళ వంటి రాష్ట్రాల్లో పాలనాపరమైన అంశాలపై ప్రతిపక్షాల దాడులపై ఎలా స్పందించాలో ఈ భేటీలో చర్చించారని సమాచారం. మొత్తం మీద మోదీ నేతృత్వంలో బీజేపీ కీలకమైన పార్లమెంటరీ వ్యూహాన్ని రూపొందిస్తోంది.

# స్మార్ట్ మీటర్లపై సీఎం స్పందించాలి

- 5న రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబురావు



**గుంటూరు, జులై 21 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** స్మార్ట్ మీటర్ల వల్ల విద్యుత్ వినియోగదారులు ల బో దిబో అంటుంటే, వీటివల్ల పారదర్శకత ఏర్పడుతుందని ప్రభుత్వం అధికారులతో అసత్య ప్రకటనలు చేయిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు మండిపడ్డారు. ధైర్యం ఉంటే ముఖ్యమంత్రి మంత్రులు అవి కరెక్టే అని చెప్పాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు వల్ల రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో చిరు వ్యాపారులకు రెండు మూడు రెట్లు విద్యుత్ బిల్లులు పెరిగాయని, వినియోగదారులు విద్యుత్ శాఖ అధికారులను అడుగుతుంటే మాకు సంబంధం లేదని... అవి ఆదా నీ స్మార్ట్ మీటర్లని చెబుతున్నారని తెలిపారు. ప్రతిపక్షంలో ఉండగా స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని నారా లోకేష్ పిలుపునివ్వటం, టిడిపి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హైకోర్టులో పిల్ వేయడం వాస్తవాలు కావా? అని ప్రశ్నించారు. నాడు తప్పు అయ్యింది అధికారంలోకి రాగానే ఒప్పు ఎలా

మిగితా 2లో

# మూడేళ్లలో అమరావతిని పూర్తి చేస్తాం

- వచ్చే మార్చి నాటికి ప్రభుత్వ భవనాల నిర్మాణాలు పూర్తి
- గత ప్రభుత్వం రైతులతో పాటు కాంట్రాక్టర్లను కూడా ఇబ్బంది పెట్టింది
- రెండో దశ ల్యాండ్ పూలింగ్‌పై కేబినెట్ సబ్ కమిటీలో చర్చిస్తాం
- నిర్మాణ పనుల పరిశీలన అనంతరం మీడియాతో మంత్రి నారాయణ



**అమరావతి, జులై 21 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** గత ప్రభుత్వం అమరావతి రైతులతో పాటు కాంట్రాక్టర్లను కూడా అనేక ఇబ్బందులకు గురిచేసిందని మంత్రి నారాయణ అన్నారు. అమరావతి నిర్మాణం మూడేళ్లలో ఖచ్చితంగా పూర్తిచేసి తీరుతామని మంత్రి మరోసారి స్పష్టం చేసారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాలను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేస్తామన్నారు. రాజధానిలో జరుగుతున్న నిర్మాణ పనులను సీఆర్డీఏ ఇంజినీర్లతో కలిసి మంత్రి నారాయణ సోమవారం నాడు పరిశీలించారు. మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శుల బంగ్లా లతో పాటు ఆలిండియా సర్వీస్ అధికారుల క్వార్టర్ల

మిగతా 2లో



# ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్ పరికరాల ఉత్పత్తికి ఏపీ అనుకూలం

- రాయలసీమలో ఇప్పటికే మౌలిక సదుపాయాలు
- 'మేడ్ ఇన్ ఇండియా' లక్ష్యాలకు అనుగుణంగా నూతన పాలసీ
- ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ 4.0 పై సీఎం చంద్రబాబు సమీక్ష

2లో

## రాష్ట్రంలో 2 రోజులు పిడుగులతో

# కూడిన వర్షాలు



**అమరావతి, జులై 21 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్‌లో రానున్న రెండు రోజులు పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని –ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చెట్లు, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాల వద్ద నిలబడరాదని హెచ్చరించారు.

జులై 20న అల్లూరి సీతారామ రాజు, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల,–ప్రకాశం శ్రీసత్యసాయి, వైఎస్సార్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. మిగతా జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయన్నారు.



# కక్షపూరిత రాజకీయాలకు జగన్ బ్రాండ్ అంబాసిడర్ : మంత్రి జనార్ధన రెడ్డి

**తిరుపతి(రాయలసీమ) :** రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు కేవలం కక్షతో పలు అనుచిత పనులు చేసిన జగన్ మోహన్ రెడ్డి కక్ష పూరిత రాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖల మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. ఇవాళ గూడూరు పర్యటనకు వెళ్తూ తిరుపతిలోని ఒక హోటల్‌లో ఆయన తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పులు బయటపడుతుంటే కక్షపూరిత రాజకీయాలని వైసీపీ నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వాస్తవానికి ప్రజావేదికను కూల్చింది కక్షపూరితంగా కాదా.. చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసింది

మిగితా 2లో

# సాంఘీక సంక్షేమ వసతి గృహాలు.. పేద విద్యార్థుల భవితకు సోపానాలు : మంత్రి డోలా



**నంద్యాల బ్యూరో, జులై 21 :** పేద విద్యార్థుల భవితకు సాంఘీక సంక్షేమ వసతి గృహాలు సోపానాలుగా నిలుస్తున్నాయని, వసతి గృహంలోని బాలికలందరూ బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ, వికలాంగ వయోవృద్ధులు, సచివాలయ, గ్రామ వాలంటీర్ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. నంద్యాల జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాతో కలిసి స్థానిక గిరినాథ్ సెంటర్ లో ఉన్న సాంఘీక సంక్షేమ బాలికల పోస్ట్ మెట్రిక్ వసతి గృహం 1,2 ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో ఎన్ని గదులు ఉన్నాయి, ఒక్కొక్క గదిలో ఎంతమంది బాలికలు ఉన్నారు, ఏయే తరగతి వారు వసతిగృహంలో ఉన్నారు, గదులన్నీ శుభ్రంగా ఉన్నాయా, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజు బాలికలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా అంటూ నిర్వాహకులపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి

మిగితా 2లో

# మూడేళ్లలో అమరావతిని పూర్తి చేస్తాం

నిర్మాణ పనులను మంత్రి నారాయణ పరిశీలించారు. ఆయా నిర్మాణాలకు సంబంధించి నిర్మాణ సంస్థల ప్రతినిధులను వివరాలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. మొత్తం కార్మికులు ఎంతమంది పనిచేస్తున్నారు..?, నిర్మాణ పనులకు ఉపయోగిస్తున్న సామాగ్రి, మెషినరీ గురించి అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత నేలపాడులోని ఆలిండియా సర్వీస్ అధికారుల క్వార్టర్ల వద్ద మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. అమరావతిలో భవనాలు,ట్రంక్ రోడ్లు, సీవరేజి పనులు వేగంగా జరుగుతున్నాయి. ఎల్పీఎస్ లే అవుట్ లలో పనులకు కూడా టెండర్లు పూర్తయ్యాయి. 2014-19 మధ్యలోనే అధికారుల కోసం 4000 ఇళ్ల నిర్మాణానికి టెండర్లు కూడా పూర్తి చేసి నిర్మాణాలు ప్రారంభించామని మంత్రి వెల్లడించారు. అయితే గత ప్రభుత్వం అన్ని పనులను నిలిపివేసిందని విమర్శించారు. తిరిగి పాత టెండర్లు రద్దు చేసి, న్యాయపరమైన చిక్కులు రాకుండా జాగ్రత్తలు తీసుకుని కొత్తగా టెండర్లు పిలిచేందుకు ఆలస్యమైందన్నారు. ప్రస్తుతం రాజధానిలో అన్ని పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. కొన్నిచోట్ల మాత్రం వర్షాల కారణంగా కొంచెం ఇబ్బందులున్నాయన్నారు.
వీటిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లు 12 టవర్లలో 288 ఫ్లాట్లు, ఆలిండియా సర్వీస్ అధికారులకు 6 టవర్లలో మొత్తం 144 ఫ్లాట్లు నిర్మిస్తున్నామని తెలిపారు. అలాగే ప్రిన్సిపల్ సెక్రటరీల కోసం 25 బంగళాలు,సెక్రటరీల కోసం 90 బంగళాలు, మంత్రుల కోసం 35 బంగళాలు, జడ్జిల కొరకు 36 బంగళాలు, నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కొరకు మొత్తం 21 టవర్లలో 1968 ఫ్లాట్లు నిర్మిస్తున్నామని, ఇక గెజిటెడ్ ఆఫీసర్స్ లో టైప్ -1 అధికారుల కొరకు 4 టవర్లలో 384 ఫ్లాట్లు,టైప్ - 2 అధికారుల కొరకు 4 టవర్లలో 336 ఫ్లాట్లు, గ్రూప్ - డి ఉద్యోగుల కొరకు మొత్తం 6 టవర్లలో 720 ఫ్లాట్లు నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు.
అమరావతిలోని హ్యాపీనెస్ట్ లో మొత్తం 6 టవర్లలో 1200 ఫ్లాట్లు నిర్మాణం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మొత్తం భవనాల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఏఐఎస్ అధికారుల క్వార్టర్లు ఈ ఏడాది డిసెంబర్ లోగా పూర్తిచేస్తామని,ఇతర నిర్మాణాలను వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకు పూర్తి చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. మరోవైపు ఐకానిక్ భవనాల నిర్మాణాలపై కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు, డిజైన్ రూపొందించిన నార్మన్ ఫోస్టర్స్ సంస్థ ప్రతినిధుల మధ్య తుది చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే ఐకానిక్ భవనాల నిర్మాణం కూడా ప్రారంభిస్తామని రాష్ట్ర పురపాలకశాఖామంత్రి పి.నారాయణ వెల్లడించారు.

**డిసెంబర్ నాటికి మెజారిటీ ప్రయివేట్ సంస్థల నిర్మాణాలు ప్రారంభం**

అమరావతిలో ఇప్పటివరకూ మొత్తం 72 సంస్థలకు భూ కేటాయింపులు చేసినట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఆయా సంస్థల ప్రతినిధులతో స్వయంగా సీఎం చంద్రబాబు సమావేశం ఏర్పాటుచేసి అగ్రిమెంట్ లు చేసుకున్నట్లు చెప్పారు. ఆయా సంస్థల్లో మెజారిటీ సంస్థలు ఈ ఏడాది డిసెంబర్ చివరి నాటికి మెజారిటీ సంస్థలు నిర్మాణ పనులు ప్రారంభిస్తాయని, ఆయా సంస్థలు నిర్దేశిత కాలానుగుణంగా నిర్మాణాలు పూర్తిచేస్తాయన్నారు.

**రెండో దశ భూసమీకరణపై కేబినెట్ సబ్ కమిటీలో చర్చిస్తాం**

అమరావతిలో రెండో దశ ల్యాండ్ పూలింగ్‌పై కేబినెట్ సబ్ కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి నారాయణ తెలిపారు. కేబినెట్ సబ్ కమిటీలో చర్చించారా అని గత మంత్రివర్గ సమావేశం లో సీఎం ప్రస్తావించారని. అందుకే కేబినెట్ సబ్ కమిటీలో చర్చిస్తామన్నారు. కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం మేరకు వచ్చే కేబినెట్ లో భూసమీకరణపై నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు.

# ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్ పరికరాల ఉత్పత్తికి ఏపీ అనుకూలం

**అమరావతి, జులై 21 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** రాయలసీమలో శ్రీసిటీ, హిందుపూర్, కొప్పర్తి లాంటి చోట్ల ఎలక్ట్రానిక్స్ పరికరాల ఉత్పత్తికి విస్తృతమైన అవకాశాలున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎలక్ట్రానిక్స్ పరికరాల ఉత్పత్తి చేసేందుకు అనువుగా ఈ ప్రాంతాలకు పెట్టుబడులను ఆకర్షించాలని సీఎం అధికారులను సూచించారు. సోమవారం సచివాలయంలో నూతనంగా రూపొందించిన 'ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ 4.0' పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. 2025-30 ల మధ్య ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు సంబంధించిన పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా నూతన విధానంపై ముఖ్యమంత్రి చర్చించారు. ఎలక్ట్రానిక్స్ పరికరాల దిగుమతులు తగ్గించటం, దేశీయంగా ఉత్పత్తి పెంపు, ఎగుమతుల లక్ష్యంగా నూతన విధానానికి రూపకల్పన చేసినట్టు అధికారులు సీఎంకు వివరించారు.
గత ఏడాది దేశంలో 70 బిలియన్ డాలర్ల విలువైన ఎలక్ట్రానిక్ సర్క్యూట్ బోర్డులు దిగుమతి అయ్యాయని ఈ రంగంలో భారీగా డిమాండ్ ఉందని అధికారులు తెలపగా.... ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల రంగంలో సెల్ఫ్ రిలయన్స్ , మేడ్ ఇన్ ఇండియా లక్ష్యాలు నెరవేరాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. అయితే అంతర్జాతీయ స్థాయి డిమాండ్‌ను తీర్చేందుకు వీలుగా ఏపీలో భారీస్థాయిలో ఎలక్ట్రానిక్స్ పరికరాలు ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టాల్సి ఉందని సీఎం స్పష్టం చేశారు. అదే సమయంలో ఉత్పత్తి చేసిన పరికరాలకు బ్రాండ్‌ను సృష్టించటం అనేది కీలకమైన అంశమని పేర్కొన్నారు.
ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ విస్తృత ఉత్పత్తికి ఆస్కారం ఇచ్చేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటుతో పాటు ఉత్పత్తికి అనువైన ఎకో సిస్టంను కూడా ఏర్పాటు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 100 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులను ఎలక్ట్రానిక్స్ రంగంలో ఆకర్షించేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం సూచించారు. ప్రస్తుతం ఈ రంగంలో బెంగుళూరు, చెన్నై లాంటి నగరాల్లో భూమి లభ్యత తీవ్రంగా ఉందని ఏపీకి ఇది సానుకూల అంశమని... రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్ పరిశ్రమల్ని స్థాపించేందుకు అనుకూల ప్రాంతాలు ఉన్నాయని అన్నారు. తిరుపతి సమీపంలోని శ్రీసిటీ, కర్నూలు సమీపంలో ఓర్వకల్లు, కొప్పర్తి, హిందూపూర్ లాంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల ఏర్పాటుకు అనువుగా ఉన్నాయని స్పష్టం చేశారు. వీటితో పాటు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల్ని ప్రోత్సహించేందుకు కూడా చర్యలు తీసుకోవాలని ప్రతీ ఇంటికీ ఓ పారిశ్రామిక వేత్త ఉండాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అన్నారు.

**మూడు రీజియన్లు ఐటీ కంపెనీలకు అనుకూలం**

విశాఖ, అమరావతి, తిరుపతి నగరాల్లో ఐటీ కంపెనీల ఏర్పాటుకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాంతాల్లో 500 ఐటీ కంపెనీలకు కేటాయించటం ద్వారా ఒకేసారి ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ముఖ్యమంత్రి అన్నారు.
విశాఖలో ఐటీ ఐటీఈఎస్ సంస్థలతో పాటు లేపాక్షి నుంచి ఓర్వకల్లు వరకూ మాన్యుఫాక్చరింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయవచ్చని అన్నారు. ఈ ప్రాంతాల్లో కోవర్కింగ్ స్పేస్‌లను కూడా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. విశాఖ, విజయవాడలతో పాటు రాష్ట్రంలోని మిగతా నగరాల్లోనూ ఉద్యోగ అవకాశాలు పెరిగేలా చూడాలని సీఎం అధికారులకు సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కోసం నైపుణ్యం పోర్టల్‌తో ఇతర పోర్టల్స్ ను కూడా ఇంటిగ్రేట్ చేయాలని ఆదేశించారు. భవిష్యత్ అవసరాలకు తగినట్టుగా యువతకు నైపుణ్యాలను పెంచాల్సి ఉందన్నారు. అలాగే విద్యా రంగంలోనూ కొత్త పాఠ్యాంశాలను జోడించాలని సీఎం సూచించారు. తద్వారా రాష్ట్రంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు లభ్యం అయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. నాలెడ్జి ఎకానమీలో ఏపీ నెంబర్ వన్ గా ఉండాలన్నదే తన లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు.

# కక్షపూరిత రాజకీయాలకు జగన్ బ్రాండ్ అంబాసిడర్ : మంత్రి జనార్ధన రెడ్డి

కక్షపూరితంగా కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబు వ్యక్తిగత కక్షలకు వ్యతిరేకమని, కక్ష సాధింపులు లేని ప్రభుత్వం కాబట్టే ప్రజలు తమను గెలిపించారన్నారు. నాడు కక్షపూరిత రాజకీయాలు మొదలుపెట్టిన జగన్ కు నేడు అన్ని కక్షపూరితంగానే కనిపించడంలో ఆశ్చర్యం లేదన్నారు. ఎన్నికలకు ముందు నుంచి తాము లిక్కర్, శాండ్, ల్యాండ్ మాఫియాతో ప్రజల్ని దోచుకుంటున్నారని చెబుతూనే వచ్చామని, నాడు దోపిడీ చేసి, దేశ విదేశాల్లో దాచుకున్నదే నేడు పత్రికల్లో వెలుగులోకి వస్తున్నాయన్నారు.
దేశంలో ఎక్కడైనా డిజిటల్ చెల్లింపులు లేని ప్రభుత్వ వ్యవస్థ ఉందా.. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే సంస్థల్లో.. నగదు చెల్లింపులు జరుగుతాయా అనే ప్రశ్నలకు వైసీపీ వారే సమాధానం చెప్పాలన్నారు. అయినా మద్యం కుంభకోణంలో జరిగిన దోపిడీ బయటపెడ్తున్నది చంద్రబాబు, తెలుగుదేశం నాయకులు కాదని, సమగ్రంగా విచారించి దర్యాప్తు చేస్తున్న అధికారిక వ్యవస్థ అని చెబుతూ మద్యం కుంభకోణంలో అసలు నిందితులు ఎవరనేది త్వరలో వెలుగులోకి వస్తుందన్నారు.
అధికారంలోకి వస్తుంటారు.. పోతుంటారు.. కానీ దర్యాప్తు సంస్థలు, వ్యవస్థలు.. తన పని తాను చేసుకుంటూ పోతాయని, ఈ దోపిడీలో భాగస్వాములైన వారికి శిక్ష తప్పదని, రూ.4 వేల కోట్ల దోపిడీ సొమ్ము ఎక్కడికి పోయాయి.. ఎవరికి చేరాయి.. అనేది కూడా బయటకు వస్తాయన్నారు. మద్యం కుంభకోణంకు సంబంధించి ఛార్జ్ సీట్‌లో జగన్మోహన్ రెడ్డి పేరు ఉందని, విచారణ జరుగుతున్న అంశంపై అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ విచారణ కొనసాగుతున్న సమయంలో మంత్రిగా తాను స్పందించలేనని అంటూ చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. రెడ్ బుక్ గురించి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో తప్పులు చేసిన వారి వివరాలు రెడ్ బుక్ లో ఉంటాయని, తప్పులకు పాల్పడిన వారిపై మాత్రమే చర్యలు ఉంటాయని అంటూ నాడు.. తప్పు చేసిన వారికి మాత్రమే నేడు రెడ్ బుక్ భయం పట్టుకుందన్నారు.
మూడేళ్లలో ప్రభుత్వం పడిపోతుందని జగన్ అన్న మాటల పై స్పందిస్తూ.. ఆ మాట చెప్పడానికి జగన్మోహన్ రెడ్డి ఎవరు.. ప్రజలు అనుకుంటే పడగొడతారు.. అవసరమైతే గెలిపిస్తారని, ఇంకా ఏడాది కూడా పూర్తి కాకుండానే అప్పుడే అధికారంపై అంత తొందరెందుకు అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆర్కే రోజా వ్యాఖ్యలపై మంత్రి మాట్లాడుతూ..
ఒక మహిళను విమర్శించడం మేము సమర్ధించబోమని అంటూ గతంలో రోజా అధికారంలో మంత్రిగా ఉండగా ప్రతిపక్ష నేతలు, వారి కుటుంబాల గురించి ఏ భాషలో మాట్లాడారో కూడా గుర్తుంచుకోవాలని, ఆ మాటలు గుర్తొస్తే నాటి బాధితులకు కూడా బాధ కలుగుతుంది కదా అన్నారు. తమ శాఖ గురించి మాట్లాడుతూ.. గతంలో ఆర్ అండ్ బీ శాఖ తల ఎత్తుకు తిరిగేదని, గత ఐదేళ్ల పాలనలో ఆర్ అండ్ బీ సేకరణ పూర్తిగా నిర్వీర్యం చేశారని అంటూ వైసీపీ ప్రభుత్వంలో 25వేల కి.మీ మేర గోతులు పడితే రూ.1200 కోట్లతో ఏడాది కాలంలోనే గుంతల రహితంగా తీర్చిదిద్దిన ఘనత తమ కూటమి ప్రభుత్వానిదన్నారు.
గతంలో ఆర్ అండ్ బీ కాంట్రాక్టర్లు తల ఎత్తుకొని తిరిగేవారని, వైసీపీ ప్రభుత్వంలో వారు చేసిన బిల్లులు రాక ఎంతోమంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని, ఆరోపిస్తూ వైసీపీ హయాంలో చేసిన అప్పులు రూ.2500 కోట్లు తీర్చిన ఘనత కూడా తమ కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొంటూ రాష్ట్రంలో త్వరలో కొత్త రోడ్ల నిర్మాణానికి డీపీ ఆర్ లు తయారు చేస్తున్నామన్నారు.

# పెళ్లంటే భయమేస్తుంది.. అమ్మో పెళ్లి వద్దు బాబు.. అంటున్న యువకులు





**గుంటూరు జులై 21 లక్ష్యం ప్రతినిధి :** ఇల్లు అనేది కేవలం ఆకలి తీర్చే భోజనశాల కాదు,సుఖాన్ని ఇచ్చే వసతి కాదు. ఇల్లు ధర్మాన్ని నేర్పించే పాఠశాల, సంస్కార జ్ఞానాన్ని చేయించే పర్ణశాల , అత: శక్తినిచ్చే ధ్యాన మందిరం, అంతర్ముకుడి నీ చేసే ధ్యాన మందిరం, నిన్ను రక్షించే అమ్మఒడి, మోక్షాన్నిచ్చే గర్భగుడి, అందుకే గృహస్థుడే ఋషి అంటారు. గృహస్థుడు సాంప్రదాయాలు, పద్ధతులు, కట్టుబాట్లకు లోబడి జీవన విధానం సాగిస్తూ ఆచార వ్యవహారాలలో జీవిస్తున్న భారతీయ వ్యవస్థలోకి "లివింగ్ రిలేషన్"అని ఒక కొత్త ఆలోచన వివాహ వ్యవస్థను ధ్వంసం చేసింది. బంధాలు, అనుబంధాలు, ఆప్యాయతలు, సుఖదుఃఖాలు, ప్రేమ, సంతోషం, బాధల మధ్య అల్లుకున్న చక్కని పొదరిల్లు మన వివాహ వ్యవస్థ. అవసరాలు, కోరికలు అనేవి తీర్చుకోవటానికి ప్రేమ పేరుతో "లివింగ్ రిలేషన్ "చేస్తున్నారు.
తల్లి దండ్రుల మాట, ఇటు అమ్మాయిలు కానీ, అటు అబ్బాయిలు కానీ వినే పరిస్థితి లేదు. ఎందుకంటే ప్రతి ఒక్కరికి ఆర్థిక సమానత్వం వచ్చింది. స్వేచ్ఛ కోరుకుంటున్నారు అందరూ %అఅఝ శ్రీఅటవ%ని ఎంజాయ్ చేస్తున్నారు. ఈరోజు, ఈ క్షణం, ఇప్పుడు సుఖంగా, సంతోషంగా ఉంటే చాలు రేపటి గురించి ఆలోచన లేదు. ఒకప్పుడు అమ్మాయికి పెళ్లి చేయాలంటే తల్లితండ్రులు ఎంత హైరానా పడేవారు.
ఈరోజు వాళ్లకు శ్రమ లేకుండా వీళ్లే లైఫ్ పార్టనర్ ని తెచ్చుకుంటున్నారు. అంతగా ఈనాటి యువతి, యువకుల ఆలోచనలు మారిపోయాయి. ఒక అబ్బాయిని ఏమయ్యా నీకు చూస్తే 30 ఏళ్లు సంవత్సరాలు వచ్చాయి, పెళ్లి ఎప్పుడు చేసుకుంటావు అని అడిగితే ఆ అబ్బాయి చెప్పిన సమాధానం,
పెళ్లి చేసుకోవడం పెద్ద ప్రాబ్లం కాదండి, పెళ్లిలో రెండు ప్రాబ్లమ్స్ ఉన్నాయి, ప్రేమ పెళ్లి? లేక పెద్ద కుదించిన పెళ్లి? ప్రేమ పెళ్లి అయితే పెద్ద ప్రాబ్లం లేదండి, పెద్దలు కుదిరించిన పెళ్లి అయితే రెండు ప్రాబ్లమ్స్ ఉన్నాయి, మనకు తగిన అమ్మాయి దొరుకుతుందా, దొరకదా, దొరకకపోతే పెద్ద ప్రాబ్లం లేదండి, దొరికితే మనకు రెండు ప్రాబ్లమ్స్ ఉన్నాయి.

**ఆ అమ్మాయికి మన నచ్చుతామా? లేదా?**

నచ్చకపోతే పెద్ద ప్రాబ్లం లేదండి, నచ్చితే మళ్ళీ రెండు ప్రాబ్లమ్స్ ఉన్నాయి, ఆ అమ్మాయికి గతంలో ప్రేమ వ్యవహారం ఉందా లేదా? ఒకవేళ ప్రేమ వివాహం లేకుంటే ప్రాబ్లం లేదండి, ప్రేమ వ్యవహారం ఉంటే మరల రెండు ప్రాబ్లమ్స్ ఉన్నాయి. ఇంకా ప్రేమలో ఉన్నారా? లేదా? ఒకవేళ ప్రేమలో లేకుంటే ఏం ప్రాబ్లం లేదండి, అలాకాకుండా ప్రేమలో ఉంటే మరలా రెండు ప్రాబ్లమ్స్ ఉన్నాయి? ఆ అమ్మాయి ఒప్పుకుంటుందా? ఒప్పుకోదా? ఒప్పుకోకపోతే ప్రాబ్లం లేదండి. ఒప్పుకుంటే మరల రెండు ప్రాబ్లమ్స్ ఉన్నాయి. వీళ్లిద్దరూ మళ్లీ టచ్ లో ఉండొచ్చు, ఉండకపోవచ్చు.
ఉండకపోతే పెద్ద ప్రాబ్లం లేదండి, వీళ్లిద్దరూ టచ్ లో ఉంటేనే మరలా రెండు ప్రాబ్లమ్స్ ఉన్నాయి. వీళ్లు టచ్ లో ఉండి సైలెంట్ గా నడిపించవచ్చు, ఇంకా ఎక్కువ ఆలోచించవచ్చు, సైలెంట్ గా ఉన్నారనుకోండి ఏం ప్రాబ్లం లేదు, ఎక్కువగా ఆలోచించారు అనుకోండి, మళ్లీ రెండు ప్రాబ్లమ్స్ ఉన్నాయి. డైవర్స్ తీసుకోవచ్చు లేదా మరి ఏదైనా ఆలోచించవచ్చు.
అంటే వీళ్లిద్దరూ ఏదైనా ఆలోచించి డిసైడ్ అవుదామని అన్నమాట. డైవర్స్ అనుకోండి ప్రాబ్లం లేదు, ఇంకేదన్నా అనుకుంటారు చూశారా అక్కడ రెండు ప్రాబ్లమ్స్ ఉంటాయి,
కాంప్రమైజ్ అవ్వచ్చు, లేదా వైలెంట్ గా ఉండొచ్చు, కాంప్రమైజ్ అయి జీవితం బాగుంటే ఏం ప్రాబ్లం లేదు, అలాకాకుండా హనీమూన్ కి అని తీసుకువెళ్లి తన ప్రేమికుడితో కలిసి నన్ను చంపేస్తే, నావల్ల కాదు, అందుకే నేను పెళ్లి చేసుకోను.

**ఏమంటారు ఇప్పుడు చెప్పండి పెళ్లి అవసరమా?**

అంటే ఒక సగటు యువకుడు పెళ్లి చేసుకోవాలంటే ఎంతగా ఆలోచిస్తున్నాడు, కారణం ఏదైనా కావచ్చు చంపడం పరిష్కారం కాదు గదా.... రాబోయే రోజుల్లో ఇంకా ఎన్ని ఇలాంటి ఆకృత్యాలు చూస్తాము అందుకే ఏవండీ ప్రసాద్ గారు పెళ్లంటే భయమేస్తుంది.. వద్దురా సోదరా పెళ్లంటే నూరేళ్ల సున్నారా....

# స్మార్ట్ మీటర్ల పై సీఎం స్పందించాలి

అయిందని ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. పాత మీటర్లకు...స్మార్ట్ మీటర్లకు బిల్లులో వ్యత్యాసం రాదని చెబుతున్న ప్రభుత్వం రు.25వేల కోట్లు వెచ్చించి స్మార్ట్ మీటర్లు ఎందుకు బిగించాలని ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్లు ప్రజల పాలిట ఉరితాళ్ళని అన్నారు. వీటికి అయ్యే ఖర్చును కూడా వినియోగదారుల నుంచి 93 నెలల వాయిదాలలో భవిష్యత్తులో వసూలు చేస్తారని చెప్పారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గత ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను బహిర్గతం చేయాలని, ఇప్పటికిప్పుడే విద్యుత్ భారాలను ఉపసంహరించుకోవాలని, అఖిలపక్షం సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీలు పెంచమని అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ఇప్పటికే రు.15485 కోట్లు భారం మోపారు అన్నారు. అదనపు చార్జీలకు గత ప్రభుత్వాలదే బాధ్యతని వైసిపి, టిడిపి ఒకరినొకరు విమర్శించుకుంటూ ప్రజలపై వేల కోట్ల భారాలు వేస్తున్నారన్నారు.ట్రూ అప్, సర్దుబాటు చార్జీల విధానానికి స్వస్తి పలకాలన్నారు. ముందు కార్యాలయాలకె స్మార్ట్ మీటర్లు బిగిస్తామన్నారని తర్వాత చిరు వ్యాపారులకు బిగించారని ఇప్పుడు నివాస గృహాలకు బిగిస్తున్నారని తెలిపారు. స్మార్ట్ మీటర్లు, అదనపు చార్జీలకు వ్యతిరేకంగా ఆగస్టు 5న రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యుత్ కార్యాలయాల వద్ద ప్రజా వేదిక ఆధ్వర్యంలో నిరసనలు చేపడుతున్నట్లు తెలిపారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, నగర కార్యదర్శి కే నళినీకాంత్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు, ఎన్. భా వనారాయణ, ఈమని అప్పారావు, ఎం. రవి, బి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సాంఘీక సంక్షేమ వసతి గృహాలు.. పేద విద్యార్థుల భవితకు సోపానాలు : మంత్రి డోలా

సారించి కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమాన్ని అందిపుచ్చుకొని పేద విద్యార్థులు ముఖ్యంగా బాలికలందరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని మంత్రి ఆకాంక్షించారు.
జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పేదల సంక్షేమం, విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. జిల్లాలోని సాంఘీక సంక్షేమ వసతి గృహాలను అర్హులైన పేద వినియోగం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో చదువుకుంటూ వసతి గృహాల్లో ఉంటే ఎలాంటి ఖర్చులు లేకుండా నాణ్యమైన విద్య, భోజనంతో కూడిన సౌకర్యాలు లభిస్తాయన్నారు. అనంతరం వసతి గృహంలోని బాలికలతో కలిసి మంత్రి, కలెక్టర్ భోజనం చేసి ఆహారం నాణ్యతను స్వయంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ అధికారులు, హాస్టల్ వార్డెన్స్, వసతి గృహ నిర్వాహకులు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# మూఢ నమ్మకంతో ఏడాదిన్నర మనవడిపై పగ పెంచుకున్న నాయనమ్మ..

**గుంటూరు జులై 21 లక్ష్యం ప్రతినిధి :** ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి..చేతికి హీటర్ తో వాత పెట్టింది.. గుంటురు జిల్లాలో దారుణ ఘటన వెలుగు చూసింది. ఇతరులు చెప్పిన మాటలు విని మూడనమ్మకంతో ఓ వృద్దురాలు తన మనవడి చేతిని కాల్చేసింది. ఆ తర్వాత హీటర్ పట్టుకోవడంతో బాలుడి చేతు కాలినట్టు క్రియేట్ చేసింది. బాలుడి తండ్రి వైద్యులను స్పందించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. తల్లిదండ్రి ఇద్దరూ కూలీ పనిచేసుకుంటారు. గుంటూరులోని నెహ్రూ నగర్‌లో నివాసం ఉంటారు. వీరికి ఏడాదిన్నర వయస్సున్న కొడుకు ఉన్నాడు. బాలుడి పుట్టిన కొద్ది కాలానికే పెద నాన్న చనిపోయాడు. పెదనాన్న చనిపోవడానికి బాలుడి జాతకమే కారణమని ఎవరో ఆమెకు చెప్పారు. వారి చెప్పుడు మాటలను నాయనమ్మ పూర్తిగా తలకెక్కించుకుంది. అప్పటి నుండి బాలుడిపై కోపం పెంచుకుంది. తల్లిదండ్రులు ఇద్దరూ లేని సమయం చూసి పొయ్యి మంటలపై బాలుడి చేయి ఉంచింది. దీంతో మంటల్లో బాలుడి చేయి కాలింది. అయితే ఈ విషయాన్ని దాచి పెట్టిన నాయనమ్మ వాటర్ హీటర్ పట్టుకోవడంతోనే బాలుడి చేయి కాలిపోయిందని ఆబద్ధం ఆడింది.
కాగా హీటర్ పట్టుకోవడం వల్ల ప్రమాదం జరగలేదని, ఎవరో కాల్చినట్టు ఉందని వైద్యులు చెప్పడంతో ఇంటికి వచ్చిన కొడుకు తల్లిని నిలదీయడంతో అసలు విషయాన్ని చెప్పింది. అయితే ఈ విషయాన్ని బయటకు పొక్కకుండా ఈ కుటుంబం జాగ్రత్త పడింది. విషయం బటయకు తెలిసి పోలీస్ కేసు నమోదైతే తల్లి అరెస్ట్ అవుతుందన్న భయంతో ఆమె కుమారుడు ఫిర్యాదు చేయలేదు. ప్రస్తుతం బాలుడికి ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది.

# ఉర్దూ మోడల్ ప్రైమరీ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎండి ఖాసిం..




**గుంటూరు జులై 21 లక్ష్యం ప్రతినిధి :** గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ మోడల్ ప్రైమరీ స్కూల్ ఉర్దూ పాఠశాలలఉపతనిఖీ అధికారి ఎండి ఖాసిం తనిఖీ చేశారు .ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనమును చేశారు. ఈ సందర్భంగా ఎండి. ఖాసిం మాట్లాడుతూ నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడవద్దు అని, విద్యార్థులకు వారి తరగతుల బట్టి సామర్థ్యాలు కలిగి ఉండాలని ఆ దిశగా సమైక్యంగా సమిష్టి కృషితో ఉపాధ్యాయులు పని చేయాలని అన్నారు .పాఠశాల నిర్వహణలో సమర్థవంతంగా పనిచేయుచున్న ప్రధానోపాధ్యాయురాలు శంషాద్ బేగం, ఉపాధ్యాయులను అభినందించారు.

# బిజెపి జిల్లా కమిటీ ఏర్పాటు


Bangaru Babu.K
District President - BJP
BAPATLA, Andhra Pradesh
Cell : 970 565 48 77, 92 47 340 777
E-mail : bangarukondamudi@gmail.com

Date : 21/07/2025

Shri.Kondamudi Bangarubabu has made the following organizational appointments for Bapatala District which comes into immediate effect.

| S.No | Name | Designation | Assembly |
|---|---|---|---|
| 1 | Manchella Lakshmi Subrahmanyam | Vice President | Addanki Rural |
| 2 | Inagandlla Venkateswarlu | Vice President | Prchuru |
| 3 | Medikonda Bharani Rao | Vice President | Chirala |
| 4 | Mamidi Ramesh | Vice President | Bapatla |
| 5 | Kolagani Sunitha (W) | Vice President | Repalle |
| 6 | Gungi Dhanalakshmi(W) | Vice President | Aadanki Rural |
| | | | |
| 7 | Parchuri Srinivasa Rao | District GS | Addanki |
| 8 | Kakarlla Sri Venkateswara Rao | District GS | Chirala |
| 9 | Kotra Venkata Rama Krishna | District GS | Bapatla |
| | | | |
| 10 | Adapa Lakshmi Rajyam (W) | Secretary | Parchur |
| 11 | Pragada Surya Kumari (W) | Secretary | Chirala |
| 12 | Agandi Naga Lakshmi (W) | Secretary | Bapatla |
| 13 | K V Siva Rama Koteswara Rao | Secretary | Repalle |
| | | | |
| 14 | Burlle Ratayya | Treasurer | Bapatla |
| 15 | K Phanindra Kumar | IT Convenor | Addanki |
| 16 | Morlla Krishna Prasad | Social Media Convenor | Repalli |

KONDAMUDI BANGARUBABU
DISTRICT PRESIDENT
BAPATLA

D.No. 4-9-45, 1st Line, Patel Nagar, BAPATLA - 522 101, A.P.

**బాపట్ల జూలై 21 ( లక్ష్యం న్యూస్) :** భారతీయ జనతా పార్టీ బాపట్ల జిల్లా కమిటీని ఈరోజు జిల్లా అధ్యక్షులు కొండమూది బంగారు బాబు గారు ప్రకటించడం జరిగింది.. ఈ కమిటీలో ఉపాధ్యక్షులుగా మంచెళ్ల లక్ష్మీ సుబ్రహ్మణ్యం (అద్దంకి), ఇనగండ్ల వెంకటేశ్వర్లు (పర్చూరు) మేడికొండ భరణి రావు (చీరాల )మామిడి రమేష్ కుమార్ (బాపట్ల) కొలగాని సునీత (రేపల్లె), గుంజి ధనలక్ష్మి (అద్దంకి రూరల్) ప్రధాన కార్యదర్శులుగా పరుచూరి శ్రీనివాసరావు (అద్దంకి) కాకర్ల శ్రీ వెంకటేశ్వరరావు (చీరాల) కొట్రా వెంకట రామకృష్ణ (బాపట్ల) కార్యదర్శులుగా అడపాల లక్ష్మీరాజ్యం (పర్చూరు) ప్రగడా సూర్య కుమారి (చీరాల),అంగడి నాగలక్ష్మి (బాపట్ల), కె.వి శివరామ కోటేశ్వరరావు (రేపల్లె) కోశాధికారిగా బూర్లె రత్తయ్య (బాపట్ల),ఐటీ సెల్ అండ్ ఆఫీస్ ఇంచార్జిగా కే ఫణింద్ర కుమార్ (అద్దంకి )జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా మోర్ల వెంకటకృష్ణ ప్రసాద్(రేపల్లె) లను నియమించడం జరిగింది.మొత్తం 16మందితో ఏర్పడిన ఈకమిటీ బాధ్యతలు ఇప్పటి నుండి అమలులోకి వస్తాయని జిల్లా అధ్యక్షులు తెలపడం జరిగింది. ఈ కమిటీ ఏర్పాటు అవ్వటానికి జిల్లాలో తోడ్పడిన వివిధ స్థాయి నాయకులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
మంగళవారం 22 జూలై 2025

# స్మార్ట్ మీటర్లపై సీఎం స్పందించాలి

**- 5న రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు**

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబురావు**



**గుంటూరు, జులై 21 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** స్మార్ట్ మీటర్ల వల్ల విద్యుత్ వినియోగదారులు లబో దిబో అంటుంటే, వీటివల్ల పారదర్శకత ఏర్పడుతుందని ప్రభుత్వం అధికారులతో అసత్య ప్రకటనలు చేయిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు మండిపడ్డారు. ధైర్యం ఉంటే ముఖ్యమంత్రి మంత్రులు అవి కరెక్టే అని చెప్పాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు వల్ల రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో చిరు వ్యాపారులకు రెండు మూడు రెట్లు విద్యుత్ బిల్లులు పెరిగాయని, వినియోగదారులు విద్యుత్ శాఖ అధికారులను అడుగుతుంటే మాకు సంబంధం లేదని... అవి ఆదా నీ స్మార్ట్ మీటర్లని చెబుతున్నారని తెలిపారు. ప్రతిపక్షంలో ఉండగా స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని నారా లోకేష్ పిలుపునివ్వటం, టిడిపి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హైకోర్టులో పిల్ వేయడం వాస్తవాలు కావా? అని ప్రశ్నించారు. నాడు తప్పు అయ్యింది అధికారంలోకి రాగానే ఒప్పు ఎలా అయిందని ప్రశ్నించారు.

ఈ ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. పాత మీటర్లకు...స్మార్ట్ మీటర్లకు బిల్లులో వ్యత్యాసం రాదని చెబుతున్న ప్రభుత్వం రు.25వేల కోట్లు వెచ్చించి స్మార్ట్ మీటర్లు ఎందుకు బిగించాలని ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్లు ప్రజల పాలిట ఉరితాళ్ళని అన్నారు. వీటికి అయ్యే ఖర్చును కూడా వినియోగదారుల నుంచి 93 నెలల వాయిదాలలో భవిష్యత్తులో వసూలు చేస్తారని చెప్పారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గత ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను బహిర్గతం చేయాలని, ఇప్పటికిప్పుడే విద్యుత్ బారాలను ఉపసంహరించుకోవాలని, అఖిలపక్షం సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీలు పెంచమని అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ఇప్పటికే రు.15485 కోట్లు భారం మోపారు అన్నారు.

అదనపు చార్జీలకు గత ప్రభుత్వాలదే బాధ్యతని వైసిపి, టిడిపి ఒకరినొకరు విమర్శించుకుంటూ ప్రజలపై వేల కోట్ల భారాలు వేస్తున్నారన్నారు.ట్రూ అప్, సర్దుబాటు చార్జీల విధానానికి స్వస్తి పలకాలన్నారు. ముందు కార్యాలయాలకె స్మార్ట్ మీటర్లు బిగిస్తామన్నారని తర్వాత చిరు వ్యాపారులకు బిగించారని ఇప్పుడు నివాస గృహాలకు బిగిస్తున్నారని తెలిపారు. స్మార్ట్ మీటర్లు, అదనపు చార్జీలకు వ్యతిరేకంగా ఆగస్టు 5న రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యుత్ కార్యాలయాల వద్ద ప్రజా వేదిక ఆధ్వర్యంలో నిరసనలు చేపడుతున్నట్లు తెలిపారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, నగర కార్యదర్శి కే నళినీకాంత్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు, ఎన్. భా వనారాయణ, ఈమని అప్పారావు, ఎం. రవి, బి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# భీమిలి తీరంలో రక్షణగోడ నిర్మాణానికి రూపకల్పన చేయండి

**- టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు**



**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి సతీష్ జూలై 21 :** భీమిలి తీరప్రాంతం కోతకు గురవుతున్నా రక్షణ గోడ నిర్మాణంలో జాప్యం ఎందుకని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు సోమవారం గ్రీవెన్స్ సంద ర్భంగా భీమిలి జోన్ 3వ వార్డులో ఉన్న పలు సమస్యలను పరిష్క రించాలని కోరుతూ జోనల్ కమీషనర్ ఒమ్మి అయ్యప్ప నాయుడు కి గంటా నూకరాజు వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేసారు. ముఖ్యంగా ఎగువపేట శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయం నుండి బోయవీధి, తోటవీధి మీదుగా సముద్రం కోతకు గురవుతుందని అన్నారు. గత 15 ఏళ్లుగా అధికారులకు ఎన్నోసార్లు విన్నవించినా ఇంతవరకు కార్యరూపం దాల్చలేదని అన్నారు. సముద్రం అంచెలంచెలుగా ముందుకు చొచ్చుకు రావడంతో తీరంలో ఉండే మత్స్యకారులు తీవ్ర భయందోళనకు గురవుతున్నారని అన్నారు. సాధారణ స్థితిలోనే సముద్రం ఇంతలా ఉంటే పెద్ద పెద్ద తుపానులు వచ్చేటప్పుడు ఇంకెంత తీవ్రస్థాయిలో ఉంటుందో అర్థం చేసుకోవాలని అన్నారు. దయచేసి తీరప్రాంతంలో రక్షణ గోడ నిర్మాణానికి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.

అదేవిదంగా నేరళ్లవలస కోలనీ, అప్పికొండవీధి, కృష్ణాకోలనీలో కొన్ని ప్రాంతాల్లో సిసి రోడ్లు, కాలువలు నిర్మాణం అవసరం ఉందని, కాలువలు లేకపోవడం వలన అపరిశుభ్ర వాతావరణం ఏర్పడి అనేక అంటువ్యాదులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. దయచేసి మేము సూచించిన ఏరియాలో సిసి రోడ్లు, కాలువలు నిర్మాణం చేపట్టాలని గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చురకల రమణ, కాసరపు నాగరాజు, మారోజు సంజీవ్ కుమార్, బోయవీధి మత్స్యకారుల సొసైటీ అధ్యక్షులు వాడమొదల సత్యారావు, డైరెక్టర్ తెడ్డు రామదాసు, నాయకులు కొక్కిరి అప్పన్న, జలగడుగుల మురళి, సంకురుభుక్త జోగారావు, కుప్పిల గురుమూర్తి, వియ్యపు పోతురాజు, నెక్కెళ్ళ వెంకటరావు, కర్రి శివ, కందుల సుందర్ రావు, శ్రీనివాసరావు మాస్టర్, వాడమొదలు రాంబాబు, సత్తరవు చిన్న, సంజీవరావు, శంకర్ రెడ్డి, చింతకాయల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఖర్గే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన డిసిసి అలెగ్జాండర్ సుధాకర్




**నరసరావుపేట జులై 21(లక్ష్యం న్యూస్) :** పల్నాడు జిల్లా నరసరావుపేట, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎఐసిసి ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది, పేదల పక్షపాతి గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ ఖర్గే పుట్టిన రోజు కేక్ కట్ చేసి అందరికీ శుభాకంక్షలు తెలియజేసారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఖర్గే ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, అందరి మేలు కోరే వ్యక్తి మన కాంగ్రెస్ పార్టీలో ఉండటం మనందరికీ గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎమ్ బాషా, ప్రవీణ్, పూర్ణ చంద్ర రావ్, నాగేంద్ర, రమేష్, భరత్, ఫయాజ్, సుబ్బు, కిరణ్ రాజు, రవి, కొండలు, శివ, రాజు, పీటర్, మరియు కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖ రేంజ్‌లో గంజాయి సాగు - రవాణా, మావోయిస్టులపై డిఐజి ఉక్కుపాదం

◆ విశాఖ రేంజ్ పరిధిలో మావోయిస్టుల ప్రభావం సన్నగిల్లింది ◆ గిరిజనులను అడ్డుపెట్టుకొని గంజాయి సాగు చేసే పెట్టుబడిదారులపై బలమైన కేసులు ◆ క్రైమ్ రిపోర్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని అభినందించిన డి ఐ జి గోపీనాథ్ జెట్టి



**పెందుర్తి లక్ష్యం ప్రతినిధి కనకరాజు జూలై 21 :** విశాఖపట్నం: ఉత్తరాంధ్ర జిల్లాల్లో మావోయిస్టుల ప్రభావం దాదాపుగా సన్నగిల్లిందని విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి అన్నారు. గడిచిన ఐదేళ్లతో పోల్చి చూస్తే ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కార్యకలాపాలు తగ్గుముఖం పట్టాయని చెప్పారు. గిరిజనుల సహకారంతో దట్టమైన ఏజెన్సీ ప్రాంతాల్లో జరుగుతున్న గంజాయి సాగు, అక్రమ రవాణాను గణనీయంగా అరికట్టామని గోపీనాథ్ స్పష్టం చేశారు. నూతనంగా ఎన్నికైన విశాఖపట్నం క్రైమ్ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం ఉదయం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకి అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు దాడి రవికుమార్, సతీష్ కుమార్ తమ బృందంతో కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ మీడియా, పోలీసు వ్యవస్థలు రెండు సమాంతరంగా, సమన్వయంతో పనిచేయడం వలన సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. నూతనంగా ఎన్నికైన విశాఖపట్నం క్రైమ్ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్య వర్గ సభ్యులను డిఐజి అభినందించారు .అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు దాడి రవికుమార్ అసోసియేషన్ కార్యకలాపాలు గురించి డీఐజీకి వివరించారు. గత కొన్నేళ్లుగా నగరంలోని క్రైమ్ రిపోర్టర్ లు పోలీసు శాఖ తో కలిసి ఎంతో నిబద్ధతతో, సమన్వయంతో పని చేస్తున్న విషయాన్ని డి ఐ జి కి వివరించారు. మున్ముందు కూడా క్రైమ్ రిపోర్టర్లు ఉత్తరాంధ్ర జిల్లాల్లో పోలీసులు చేపడుతున్న విధుల్లో భాగస్వాములు అవుతామని , తమ వంతు బాధ్యత గా సహకారాన్ని అందిస్తామని అన్నారు. గంజాయి నిర్మూలనకు.. సమాజాన్ని చైతన్యం చేసే అంశాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఈ సందర్భంగా ఆయన అభినందించారు.సభ్యుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎన్. బానోజీ, కోశాధికారి పొట్నూరు వాసు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎస్.ఆర్. ప్రసాద్, ఉపాధ్యక్షుడు జె.శేషగిరి, సంయుక్త కార్యదర్శి ఏ. నరేష్ , కార్యవర్గ సభ్యులు చినబాబు, భాగ్యరాజ్ , శ్రీనివాసరావు తదితరులు డి ఐ జి ని కలిసిన వారిలో ఉన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ విషయంలో రెవెన్యూ అధికారుల చర్యలను తప్పుబట్టిన హిందూ సంఘాలు

**- నోటీసులు ఇవ్వకుండా కూల్చే ప్రయత్నం తగదు.**





**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి సతీష్ జూలై 21 :** విశాఖపట్నం : పెదగంట్యాడ జీవీఎంసీ 65 వ వార్డు,వాంబే కోలనీ గరుడాద్రి కొండపై కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని విశ్వహిందూ పరిషత్, హిందూ ధర్మ రక్ష సమితి,హిందూ ధర్మ పరివార్ ప్రతినిధులు సందర్శించారు.ఇటీవల ఆలయం వద్ద చోటుచేసుకున్న ఘటనపై ఆరా తీశారు.

ఆలయ చైర్మన్ దొడ్డి రమణ,ధర్మకర్త మంత్రి మంజులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.కొండ పైభాగం నుంచి వర్షం నీరు ఆలయం ముందుకు వస్తున్న కారణంగా చుట్టూ ప్రహరీ నిర్మించాలని తలచి పనులు చేపట్టామని అయితే ఎలాంటి సమాచారం లేకుండా పెదగంట్యాడ రెవెన్యూ సిబ్బంది ఆలయం వద్దకు వచ్చి గోడను కూల్చే ప్రయత్నం చేశారని దీనివల్ల భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని నిర్వాహకులు తెలిపారు.దీనిపై హిందూ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ భక్తులను భయభ్రాంతులకు గురిచేసేలా అధికారులు ప్రవర్తించడం బాధాకరం అన్నారు.

అధికారులు చర్యలు చేపట్టే ముందు సంబంధిత నిర్వాహకులకు నోటీసులు జారీ చేయాల్సి ఉండగా అవేమీ లేకుండానే కూల్చడానికి రావటం సరైన నిర్ణయం కాదన్నారు.లోక కళ్యాణార్థం నిత్యం అనేక కార్యక్రమాలు జరిగే ఈ ఆలయంపై ఈ విధంగా వ్యవహరించడం తగదన్నారు. హిందూ ఆధ్యాత్మిక సంఘాలన్నీ ఆలయానికి అండగా నిలవాలని సూచించారు.

అనంతరం హిందూ ధార్మిక సంఘాలు అన్ని కలిసి పెదగంట్యాడ తహసీల్దార్ ని కలిసి వివరణ కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ రక్షణ సమితి సభ్యులు భువనేశ్వరి శర్మ, హరిత, విజయ్ కుమార్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు పూడి పెద్ది శర్మ, హిందూ ధర్మ పరివర్ సభ్యులు సంతోష్ భవాని ప్రసాద్ శర్మ, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ




**బాపట్ల జూలై 21 (లక్ష్యం న్యూస్) :** సీయం సహాయ నిధి నుండి - రూ. 19,46,083/- విలువ గల చెక్కులు పంపిణీ చేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు.

బాపట్ల పట్టణం లోని ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గంలో అర్హులైన 27 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన %జవీ=ఖీ% చెక్కులను లబ్ధిదారులకు అందజేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ గారు మాట్లాడుతూ :ఇది ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ గారు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు సీయం సహాయ నిధి అందజేసి కూటమి ప్రభుత్వం వారికి ఆపదలో అండగానిలుస్తుందని అన్నారు. వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మద్దతు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని,అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీయం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు. మరింత మందికి ఈ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.

**సీయం సహాయ నిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారుల వివరాలు:-**

1. కర్లపాలెం చెందిన బొమ్మిశెట్టి సాయి కృష్ణ గారికి రూ.4,00,000/-
2. బాపట్ల పట్టణం రైలు పేటకు చెందిన కరణం సైలజ గారికి రూ.1,45,000/-
3. బాపట్ల పట్టణం డ్రైవర్స్ కాలనీకి చెందిన నక్క పాల్ దినేష్ రెడ్డి గారికి రూ.1,30,000/-
4. బాపట్ల పట్టణం కొట్రా వారి వీధికి చెందిన తోట మురళి గారికి రూ.1,04,178/-
5. బాపట్ల పట్టణం వివేకానంద కాలనీకి చెందిన బొమ్మిశెట్టి తాండవ కృష్ణ గారికి రూ.1,00,000/-
6. బాపట్ల పట్టణం ఇస్లాం పేటకు చెందిన ఇమ్మడిశెట్టి విష్ణుమూర్తి గారికి రూ.86,085/-
7. బాపట్ల పట్టణం విద్యానగర్ కి చెందిన ఆవుల రవణమ్మ గారికి రూ.85,290/-
8. బాపట్ల పట్టణం ఎస్.యన్.పి అగ్రహారానికి చెందిన పువ్వాడ వెంకట చలపతిరావు గారికి రూ.75,000/-
9. బాపట్ల పట్టణం శీలంవారి పాలెం కి చెందిన కోడూరి మల్లేశ్వరి గారికి రూ.71,537/-
10. బాపట్ల పట్టణం ఇమ్మడిశెట్టి వారి పాలెం కి చెందిన దొప్పలపూడి చెంచు సుబ్బారావు గారికి రూ.70,000/-
11. బాపట్ల పట్టణం ఎస్.యన్.పి అగ్రహారానికి చెందిన రాయుడు నరేష్ కుమార్ గారికి రూ.68,000/-
12. బాపట్ల పట్టణం బావపూరి నగర్ కి చెందిన వి. సాయి మణికంఠ గారికి రూ.59,739/-
13. బాపట్ల పట్టణం రైలు పేటకు చెందిన వాకా వెంకటస్వామి గారికి రూ.55,000/-
14. బాపట్ల పట్టణం జమేదార్ పేటకి చెందిన షేక్ సుల్తానా గారికి రూ.53,752/-
15. బాపట్ల పట్టణం చిల్లర గొల్లపాలెం కి చెందిన ఆవుల వెంకటేశ్వర్లు గారికి రూ.53,721/-
16. బాపట్ల పట్టణం శృంగారపురం కి చెందిన వడ్లమూడి కోటేశ్వరమ్మ గారికి రూ.50,700/-
17. బాపట్ల పట్టణం ఇస్లంపేటకి చెందిన షేక్ అయాన్ గారికి రూ.49,258/-
18. బాపట్ల పట్టణం ఇస్లంపేట కి చెందిన షేక్ సబీరా గారికి రూ.48,877/-
19. బాపట్ల పట్టణం వివేకానంద కాలనీకి చెందిన నీలి కృష్ణ కుమార్ గారికి రూ.47,628/-
20. బాపట్ల పట్టణం చిల్లర గొల్లపాలెం కి చెందిన గవిని పార్వతి గారికి రూ.45,350/-
21. బాపట్ల పట్టణంకి చెందిన పుట్టా సుబ్బారెడ్డి గారికి రూ.43,000/-
22. బాపట్ల పట్టణం హయ్యర్ నగర్ కి చెందిన పాముల మౌనిక గారికి రూ.35,000/-
23. బాపట్ల పట్టణం 32 వ వార్డు కి చెందిన సలగల రిత్విక్ రోషన్ గారికి రూ.26,702/-
24. బాపట్ల పట్టణం 33 వార్డుకు చెందిన భోగిరెడ్డి సుధేషన గారికి రూ.25,166/-
25. బాపట్ల పట్టణం భీమవారిపాలెం కి చెందిన తిరుమల శెట్టి చంద్రశేఖర్ గారికి రూ.25,100/-
26. బాపట్ల పట్టణం జమేధర్ పేటకు చెందిన షేక్ అబ్దుల్ రెహమాన్ గారికి రూ.25,000/-
27. బాపట్ల పట్టణం ఇమ్మడిశెట్టి వారి పాలెం కి చెందిన షేక్ అబ్దుల్ ఖాదర్ జిలానీ గారికి రూ.10,000/-

ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రావణి హాస్పిటల్ డాక్టర్‌ను సత్కరిస్తున్న పూర్ణచంద్రరావు

**- రావిపాడులో 102 మందికి చికిత్సలు.**



**పెదనందిపాడు జులై 21 (లక్ష్యంన్యూస్) :** పెదనందిపాడు మండలం రావిపాడు లోని కంకణాల కొండయ్య నాగరత్నం కళ్యాణ మండపం లో గుంటూరు శ్రావణి హాస్పిటల్ వారు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరమునందు ఎఫ్ బి ఎస్, పి పి బి ఎస్, బిపి . ఈసీజీ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందు లను ఆసుపత్రి వారే అంద చేశారు. 102 మందిని పరీక్షలు చేసిన సిబ్బంది. ఇబ్బంది ఉన్నవారికి మెరుగైన వైద్యం కోసం హాస్పిటల్ కి పంపించడం జరిగింది. ఈ శిబిరంలో వైద్య సేవలు అందించిన డాక్టర్ పోసాని శ్రీనివాస్ రావు. డాక్టర్ సిరాజ్. డాక్టర్ రాజీవ్, డాక్టర్ వినయ్ కుమార్. మేనేజర్ మక్బూల్ ను రావిపాడు గ్రామస్తులు సత్కరించారు. ఈ కార్యక్రమంలోహాస్పిటల్ సిబ్బంది. పలువురు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో అధికారులు వ్యక్తిగతంగా పర్యటించి అర్జీలను పరిష్కరించాలి

**అర్జీల స్థితి కోసం అర్జీదారులు 1100 కాల్ చేసి సమాచారం తెలుసు కోవాలి**

**పి జిఆర్.ఎస్.కు 213 అర్జీలు**

**కలెక్టర్ విజయ క్రిష్ణన్**

అనకాపల్లి, లక్ష్యం ప్రతినిధి జులై 21 ::ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.అర్.ఎస్.) లో వచ్చిన అర్జీలను సంబంధితఅధికారులు వ్యక్తిగతంగా క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీలను పరిష్కరించాల జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, కె ఆర్ ఆర్ సీ పత్యేక డిప్యూటీ కలెక్టర్ ఎస్ సుబ్బలక్ష్మి , జిల్లా గృహనిర్మాణ శాఖ పథక సంచాలకులు శ్రీనివాస్ లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పరిస్కారం కాని





అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు.

పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. పి జి ఆర్ ఎస్ అర్జీలు జిల్లా అధికారి లాగిన్ లో ఉంటే జిల్లా అధికారి మండల అధికారి లాగిన్ లో ఉంటే మండల అధికారి నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లి, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, అర్జీదారులు తమ అర్జీల స్థితి మరియు సమాచారం కోసం 1100 కాల్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ అర్జీదారులకు సూచించారు. ఈ రోజు పి.జి.అర్.ఎస్. లో 213 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి.రామారావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి, డ్వామా పథక సంచాలకులు శచిదేవి, పూర్ణిమ దేవి, జిల్లా పంచాయతీ అధికారి ఈ.సందీప్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. హైమావతి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుదీర, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# రైల్వే స్టేషన్ వ్యర్థాలు లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

**జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి జూలై 21:రైల్వే స్టేషన్ పరిసరాలలో వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ రైల్వే, జీవీఎంసీ ప్రజా ఆరోగ్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 5వ జోన్ 41వ వార్డు పరిధిలోని రైల్వే స్టేషన్ నుండి తాడిచెట్లపాలెం వరకు విస్తృత పర్యటన చేసారు.
ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ఎదురుగా పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను రోజు ఎన్ని గంటలు విధులకు వస్తారని ఆరా తీస్తూ, తొలగించిన వ్యర్థాలను క్లాప్ వాహనం ద్వారా ఎన్ని పర్యాయాలు తరలిస్తారని అడిగి తెలుసుకున్నారు. రైల్వే స్టేషన్ జనరల్ టికెట్ కౌంటర్ పరిసర ప్రాంతాలైన కార్ పార్కింగ్, విఐపి కార్ పార్కింగ్, ఆటో స్టాండ్ పార్కింగ్ తదితర ప్రాంతాలలో రైల్వే స్టేషన్ పర్యవేక్షకులు జిసి నాయక్, ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ కె.రామకృష్ణతో కలిసి పరిసరాలను పరిశీలించారు. రైల్వే స్టేషన్ ప్రాగణంలో ఉన్న దుకాణాల వద్ద, పరిసర ప్రాంతాలలో అధికంగా వ్యర్థాలు అస్తవ్యస్తంగా ఉండడం గమనించి నిత్యం రైల్వే స్టేషన్ కు వేలాదిగా ప్రయాణికులు వస్తారని వారి సౌకర్యార్థం రైల్వే స్టేషన్ పరిసరాలలో పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని, ఆటో స్టాండ్ వద్ద వ్యర్థాలు తొలగించనందున రైల్వే హెల్త్ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రైల్వే యాజమాన్యానికి నోటీసులు జారీ చేయాలని జోనల్ కమీషనర్ రామును ఆదేశించారు. ప్రయాణికులు వెళ్లే మార్గంలోనూ, స్టేషన్లో ఉన్న దుకాణాల వద్ద డస్ట్ బిన్ లు ఏర్పాటు చేసి రైల్వే ప్రయాణికులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించేలా మైక్ అనౌన్స్మెంట్ తో పాటు పరిసరాల పరిశుభ్రత పై అవగాహనతో కూడిన బోర్డులను ఏర్పాటు



చేయాలని రైల్వే పరివేక్షకులకు కమిషనర్ సూచించారు. రైల్వే స్టేషన్ పరిసరాలు లో సీజనల్ వ్యాధులైన మలేరియా ,డెంగ్యూ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకుంటున్న చర్యలు పై జీవీఎంసీ శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆరా తీస్తూ, ఈ ప్రాంతంలో ఫాగింగ్, స్ప్రేయింగ్ ఎప్పుడు నిర్వహిస్తున్నారని, ఎంతమంది కార్మికులు విధుల్లో ఉన్నారని అడిగి తెలుసుకున్నారు.
అనంతరం లోటస్ ఇంటర్నేషనల్ నిర్వహిస్తున్న సమీప ప్రజా మరుగుదొడ్లను పరిశీలించి నిత్యం ఎంతమంది మరుగుదొడ్లు వినియోగించుకుంటున్నారని, ఎంత పైకం వసూలు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. నిత్యం ప్రజా మరుగుదొడ్లను పరిశీలించి నిర్వహణ లోపం లేకుండా చూడవలసిన బాధ్యత శానిటరీ ఇన్స్పెక్టర్, శానిటరీ కార్యదర్శిల పైనే ఉందని పేర్కొన్నారు. వార్డులో పారిశుద్ధ్య పనులు నిర్వహణలో అలసత్వం వహించకుండా వ్యర్థాలు తొలగింపు ప్రక్రియ పై ప్రత్యేక దృష్టి చారించాలని సహాయ వైద్యాధికారి కృష్ణంరాజును ఆదేశించారు. రైల్వే స్టేషన్ రోడ్డులో అస్తవ్యస్తంగా ఉన్న బడ్డీలు, టిఫిన్ సెంటర్లను ప్రణాళిక బద్ధంగా వ్యాపారాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అందుకు సంబంధించిన నివేదిక అందించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. రైల్వే స్టేషన్ రోడ్ లోని సెంట్రల్ మీడియన్ లో పచ్చదనం నిర్వహణ లోపాన్ని గమనించి హార్టికల్చర్ అధికారి వెంకటరమణ కు నోటీసులు జారీ చేయాలని జోనల్ కమీషనర్ కు కమిషనర్ ఆదేశించారు. రైల్వే స్టేషన్ రోడ్డు ను ప్రతిరోజు పర్యవేక్షిస్తూ పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా స్ప్రేయింగ్, ఫాగింగ్ వారంలో మూడుసార్లు చేయించాలని అలాగే రైల్వే స్టేషన్ నుండి రావలసిన 15 కోట్ల రూపాయల ఆస్తి పన్ను బకాయిలపై ఆరా తీస్తూ, వెంటనే రైల్వే అధికారులకు నోటీసులు ఇచ్చి పన్ను వసూలు పై దృష్టి సారించాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. తాటిచెట్లపాలెం హైవే దగ్గర నుండి రైల్వే స్టేషన్ జంక్షన్ వరకు సెంట్రల్ మీడియన్ అభివృద్ధి పరచి, పచ్చదనం పెంపొందించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, అదే ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా చెట్ల మొదళ్ళలో గ్రిల్స్ ఏర్పాటు చేసి అందంగా తీర్చిదిద్దాలని, సెంటర్ మీడియన్ లను నిర్వహణ విధులలో సచివాలయ ఎమినిటీ కార్యదర్శులను భాగస్వామ్యం చేసి విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కార్య నిర్వాహక ఇంజనీర్ దిలీప్ ను ఆదేశించారు.
రోడ్ల మధ్యలో హోర్డింగులు ఉన్న పోల్స్ తుప్పు పట్టకుండా అందంగా పెయింటింగ్ వేసేలా సంబంధిత ఏజెన్సీలకు తెలియజేయాలని టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ను ఆదేశించారు.
ఈ పర్యటనలో జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు దిలీప్, సహాయకి ఇంజనీరు పళని కుమార్, ఆర్టికల్చర్ ఆఫీసర్ అర్చన, శానిటరీ సూపర్వైజర్ జనార్ధన్, వార్డు సచివాలయం కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి మైనంపల్లి హనుమంతరావు లపై అనుచిత వ్యాఖ్యలు

**బొంగులూరి కిషోర్ రెడ్డి విలేకరుల సమావేశం**

కుత్బుల్లాపూర్ జులై 21 ( లక్ష్యం ప్రతినిధి )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ డి. పోచంపల్లి లో...కాంగ్రెస్ పార్టీ యువ నేత బొంగునూరి కిషోర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, మైనంపల్లి హన్మంత్ రావులపై అనుచిత వాక్యాలు చేసిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కు విలేకరుల సమావేశంలో కౌంటర్ ఇచ్చిన కిషోర్ రెడ్డి...కాంగ్రెస్ ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను చూసి జిర్ణించుకోలేకే తప్పుడు ఆరోపణలు కేటీఆర్ ఓ ద్రగ్గిష్ట, శాడిష్టుఅతనితో చర్చించే అవసరం మాకు లేదన్నారు దమ్ముంటే కేసీఆర్ ను చర్చకు రమ్మనండి ఎక్కడంటే అక్కడ చర్చిద్దాంహుందాగా మాట్లాడాలి అంటున్న ఎమ్మెల్యే కే. పి వివేకానంద దిగజారి మాట్లాడడం సరికాదుగతంలో తండ్రి సామానులు కూన శ్రీశైలం గౌడ్ పై దాడికి పాల్పడలేదాఎమ్మెల్సి, ఎమ్మెల్యే మధ్య ఎన్నికల సమయంలో గొడవలు వస్తే ఇద్దరి మధ్య సయోధ్య కుదిరిచ్చింది మైనంపల్లి కాదా పది సంవత్సరాలు ఆయనతొ వున్నారు ఆయన ఏంటో మీకు తెలువదా ఇక్కడి కార్పొరేటర్ లకు, కౌన్సిలర్ లకు మైనంపల్లి మంచితనం తెలుసు



ప్రజల్లో మేము చేసే మంచి పనులను చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు నోరు పారేసుకుని మాట్లాడడం సరికాదని సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నటువంటి పనులు చూస్తుంటే మీకు కనులు మండుతున్నాయి అందుకే ఓర్వలేక అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు ఇకనైనా మీరు చేసే అభివృద్ధి పనులకు తోడ్పడి ప్రజలకు మంచి చేయాల్సిందిగా హెచ్చరిస్తున్నానని బొంగునూరి కిషోర్ రెడ్డి అన్నారు

# అప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలి సిఐటియు నాయకులు వై సురేష్

మాచర్ల లక్ష్యం ప్రతినిధి: అప్కాస్ క్రింద పని చేసే కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని సిఐటియు నాయకులు వై సురేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మున్సిపాలిటీ పరిధిలో అప్కాస్ క్రింద పనిచేసే కార్మికులు నిరవధిక సమ్మె చేపట్టారు. సమ్మె శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం సురేష్ మాట్లాడుతూ జి.ఓ. 36 ప్రకారం ఇంజనీరింగ్ విభాగ కార్మికుల వేతనాలను తక్షణమే పెంచాలన్నారు గత సమ్మె కాలంలోప్రభుత్వానికి యూనియన్లకు మధ్య జరిగిన ఒప్పందాలు నేటికి అమలుకాకపోవడం బాధాకరమన్నారు. తల్లికి వందనం వంటి సంక్షేమ పథకాలను అప్కాస్ క్రింద పని చేసే కార్మికులందరికి పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. సమాన




పనికి సమాన వేతనం అన్న సుప్రీంకోర్టుతీర్పును పాటించాలని ప్రభుత్వాన్ని గట్టిగా కోరారు. అప్కాస్ పరిధిలోని కార్మికుల శ్రేయస్సు కోసం జరుగుతున్న పోరాటానికి అన్ని వర్గాలు మద్దతు ఇవ్వాలన్నారు. నిరవధిక సమ్మెలో మాచర్ల మున్సిపాలిటీ లో పనిచేసే అన్ని విభాగాలకార్మికులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వేముల వెంకటరావు, వర్కర్స్ యూనియన్ నాయకులు కొమెర రమణ, కుమారి, అనసూర్య, సాగర్ బాబు, దేవళ్ళ రమణ, బందారు రమణ, తిరుపతమ్మ, దుర్గయ్య, ఎరసాని గురవయ్య, యాకోబు తదితరులు పాల్గొన్నారు

# సత్తెనపల్లి నియోజకవర్గంలో ఎవరు ఎమ్మెల్యే నో ప్రజలకు తెలుసు : సర్పంచ్ వెంకటస్వామి

సత్తెనపల్లి పట్టణంలో మాజీమంత్రి అంబటి పర్యటించి నియోజకవర్గ అంశాలపై మాట్లాడిన క్రమంలో రాజుపాలెం మండలం బీరవల్లి పాయ గ్రామ సర్పంచ్ పసుపులేటి వెంకటస్వామి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరో ఎమ్మెల్యే అంటూ అంబటి మాట్లాడిన క్రమంలో ఆ మాటలను ఖండిస్తున్నామన్నారు. ప్రతిరోజు కూడా పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే కన్నా కి చెప్పుకుంటూ పరిష్కరించుకుంటూ ఉంటున్నారని కానీ ఇవన్నీ తెలియని మాజీ మంత్రి అంబటి ఎవరో చెప్పిన మాటలు విని నియోజకవర్గంలో ఏదో జరిగిపోతుందంటూ మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు. ఆనాడు నియోజకవర్గంలో సమస్యల కోసం వచ్చిన వారిని ఎగతాళిగా మాట్లాడటం కొంతమందికే ప్రాధాన్యత ఇచ్చి ప్రజల మొహం కూడా చూడలేదని తెలిపారు. అభివృద్ధి అనే పదానికి విలువ కూడా తెలియని మనిషి ఈరోజు ఏది పడితే అది మాట్లాడితే సరిపోతుందంటూ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ప్రతి గ్రామంలో కూడా



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచారు అన్నారు. ఎన్నో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారంటూ తెలిపారు. కానీ తమరేమో ఆనాడు ఎకౌంట్లో డబ్బులు వేశాం కదా నిధులు లేవంటూ ప్రజలకు ఉచిత సలహాలు ఇచ్చింది మీరు కాదా సంక్రాంతి సంబరాలు పేరుతో ప్రతి కుటుంబంలో వంద రూపాయలు వసూలు చేసింది మీరు కాదా ప్రజల డబ్బులతో డ్యాన్సులు వేసింది మీరు కాదా అంటూ తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరూ కూడా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఎమ్మెల్యేగా ఉన్నారని తమ సమస్యలు పరిష్కరించుకుంటున్నామని తెలుసని గుంటూరులో ఉన్న మీకే ఇంకా తెలియదు అంటూ ఎద్దేవ చేశారు.

## గత పాలకులు రైతుల్ని ఇబ్బందిపెట్టి... ప్రశాంతమైన పల్లెల్లో ఫ్యాక్షన్ రాజకీయాలు చేశారు. : ప్రత్తిపాటి

**- తమ ఉత్పత్తుల్ని అమ్ముకోనివ్వకుండా రైతుల్ని వేధించినవారు..ఇప్పుడు వారి గురించి మాట్లాడటం సిగ్గుచేటు. : ప్రత్తిపాటి**

**- వైసీపీ అరాచకపాలనకు విసుగుచెందే ప్రజలు భారీమెజారిటీతో కూటమిపార్టీల్ని గెలిపించారు : ప్రత్తిపాటి.**









చిలకలూరిపేట జూలై 21 (లక్ష్యం న్యూస్)::రైతులు తమ ఉత్పత్తులు అమ్ముకోనివ్వకుండా చేసిన వారు.. ఇప్పుడు రైతుక్షేమం గురించి మాట్లాడటం సిగ్గుచేటని, గతపాలకులు చేసిన అరాచకాలు, విధ్వంసం, దుర్మార్గపాలనకు విసిగిపోయే ప్రజలు గతఎన్నికల్లో వారికి సరైన బుద్ధిచెప్పారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. దాదాపు 60 నియోజకవర్గాల్లో ఎన్నడూ రానంత మెజారిటీ గత ఎన్నికల్లో కూటమిపార్టీలకు రావడానికి కారణం గత ప్రభుత్వ తప్పుడు విధానాలేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా నాదెండ్ల మండలం మల్లాయపాలెం, బుక్కాపురం, ఎండుగుంపాలెం గ్రామాల్లో జోరువానలోనూ ప్రత్తిపాటి ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ప్రజల గడపతట్టి.. వారితో మాట్లాడుతూ, వారి ఆలోచనలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు.
వైసీపీపాలనపై విసుగు చెందే ప్రజలు కూటమిపార్టీలను గెలిపించారు
నియోజకవర్గంలో సుబాబుల్ రైతుల్ని గతపాలకులు ఎన్నో ఇబ్బందులు పెట్టారన్న ప్రత్తిపాటి, ప్రశాంతమైన గ్రామాల్లో ఫ్యాక్షన్ రాజకీయాలు చేశారన్నారు. రైతుల కష్టాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని, అసెంబ్లీలో పొగాకు, మిర్చి రైతుల సమస్యలపై మాట్లాడానని ప్రత్తిపాటి చెప్పారు. వైసీపీ పాలనపై తీవ్ర విసుగు చెందే, స్వాతంత్ర్యం వచ్చాక ప్రజలు ఎన్నడూ లేనంత మెజారిటీతో కూటమిపార్టీల అభ్యర్థుల్ని గెలిపించారన్నారు. ఎండుగుంపాలెం గ్రామంలో నెలకు పింఛన్లకే రూ.14లక్షలు ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. రూ.17లక్షలవరకు తల్లికి వందనం సాయం అందించారన్నారు. త్వరలోనే మరెన్నో పథకాలు అమలుచేయడానికి ముఖ్యమంత్రి, యంత్రాంగం తీవ్రంగా శ్రమిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు సాగునీటి సంఘాల ఛైర్మన్ గా ఎన్నికైన రామారావుని గ్రామస్తుల సమక్షంలో ప్రత్తిపాటి అభినందించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, నల్లమోతు హరిబాబు, కందుల రమణ, గంగా శ్రీనివాసరావు, గట్టినేని రమేష్, గట్టినేని సుమంత్, సింగయ్య, జయప్రసాద్, రాయన్న, ఇన్నయ్య, రాజు, అజితా, కళ్ళం రామారావు, గెరా అశోక్, సుభాని, సుజాతరావు, నాగబాబు, గట్టినేని విజయ్ సాయి, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 8 అర్జీలు



పొన్నూరు జూలై 21 (లక్ష్యం న్యూస్) గుంటూరు జిల్లా పొన్నూరు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి పొన్నూరు మండలం లోని సమస్యలపై వచ్చిన 8 ఫిర్యాదులు అందినట్లు పొన్నూరు మండల ఎమ్మార్వో మహమ్మద్ జియావుల్ హక్ మీడియాకు వివరించారు వచ్చిన ఎనిమిది అర్జీలలో రెవెన్యూ కు సంబంధించి 3 సర్వే సర్వే కొరకు నాలుగు అర్జీలు, పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ కొరకు ఒకటి, అందిన ఫిర్యాదుల పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు పంపడం అయిందని ఆయన తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు....

## వరికపూడిశెల ప్రాజెక్కు నిధుల విడుదల, ప్రాజెక్ట్ పనులు ప్రారంభం పై ఎం.పి, ఎం.ఎల్.ఎలు ప్రత్యేక చొరవ చూపాలి-డాక్టరు యరమల




మాచర్ల లక్ష్యం ప్రతినిధి: వరికపూడిశెల ప్రాజెక్టు కు అవసరమైన నిధుల సాధనకు ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎం.పి లావు శ్రీ క్రిష్ణదేవరాయులు, ఎం.ఎల్.ఎ జూలకంటి బ్రహ్మానందరెడ్డిలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఇంచార్జ్ డాక్టరు యరమల రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం తన కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రస్తుత పార్లమెంట్లోనే ఎం.పి, ఎం.ఎల్.ఎలు వరికపూడిశెల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్కు నిధుల విడుదల, వెంటనే పనులు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో మాచర్ల నియోజకవర్గంలో పర్యాటక ప్రాజెక్ట్, ఒక భారీ ప్రాజెక్ట్ మంజూరు చేయించాలన్నారు. దీని వలన మాచర్ల ప్రాంతంలోని వేల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు అందుతాయన్నారు. సమావేశంలో దుర్గి, మాచర్ల, రెంటచింతల అధ్యక్షులు చెమట వెంకటేశ్వర్లు, గాదె పుల్లారెడ్డి, దొడ్డ శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు షేక్ బాబు, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

మంగళవారం 22 జూలై 2025

## పెన్షన్ వ్యాలిడేషన్ అమెండ్మెట్ బిల్లును రద్దు చేయాలి



మాచర్ల లక్ష్యం ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్ లో పాస్ చేయించిన పెన్షన్ వ్యాలిడేషన్ అమెండ్మెంట్ బిల్లును వెంటనే రద్దు చేయాలని పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి గాదె రామకృష్ణారావు డిమాండ్ చేశారు. స్థానిక పెన్షనర్ల కార్యాలయంలో సోమవారం ఉదయం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ ఈ బిల్లు భారతదేశంలో సర్వీస్ పెన్షనర్ల ప్రయోజనాలని దెబ్బతీసే విధంగా ఉందన్నారు. ఇక ముందు పెన్షన్ నిర్ణయించటం లాంటి ప్రయోజనాలు కోల్పోతారని తెలియజేశారు. ఇప్పటికే రావలసిన 12వ పిఆర్ సి అలస్యం అయిందన్నారు. ప్రభుత్వం నుండి 3 కరువు భత్యాలు రావల్సి ఉందన్నారు. 11వ పిఆర్ సి బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. నూతనంగా ఇటీవల రిటైర్ అయిన వారిని సభ్యులుగా చేర్చుకొని, వారందరినీ సన్మానించి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ అధ్యక్షులు వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రయ్య, ట్రెజరర్ గాలిబ్, సహాయ కార్యదర్శి గౌస్ మోహిద్దీన్, సుబ్బరావు, రామారావు నారాయణ, మాబు, రాయపరెడ్డి, జగన్నాథచార్యులు, అంజయ్య, నూతన సభ్యులు కిరీటిరెడ్డి, భాస్కరబాబు, నాగార్జునరాజు, కోటయ్య, ఎలిజిబెత్ రాణి, శివపార్వతి, కోటేశ్వరరావు, యేసుపాదం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 3 ఫిర్యాదులు

### తహశీల్దార్ కిరణకుమార్



మాచర్ల లక్ష్యం ప్రతినిధి: ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 3 ఫిర్యాదులు అందినట్లు తహశీల్దార్ కిరణ్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు భూమి సమస్యలపై 2. విద్యుత్ శాఖకు చెందిన మరో ఫిర్యాదు అందినట్లు తహశీల్దార్ కిరణ్ కుమార్ తెలిపారు. సమస్యల పరిష్కారం కొరకు ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించారు.

## ఘనంగా బోనాల పండుగ



మాచర్ల రూలర్ : జులై 21 సోమవారం ( లక్ష్యం న్యూస్ )నాయిబ్రాహ్మణుల ఆరాధ్య దేవతలైన గుర్రప్పస్వామి, మైసమ్మ తల్లికి బోనాల జాతరను నాయిబ్రాహ్మణులు ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం గుర్రప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాచర్ల పట్టణ సెంటర్లోని శ్రీ కోదండ రామాలయం నుండి మేళ తాళాలు కనక తప్పెట్లతో మహిళలు పెద్ద ఎత్తున బోనాలను గుర్రప్ప స్వామికి సమర్పించారు. ఈ ఉత్సవాలలో నాయిబ్రాహ్మణ కుటుంబ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## 16 వ వార్డులో ఇంటింటికి టిడిపి కార్యక్రమం



మాచర్ల రూలర్ : జులై 21 సోమవారం ( లక్ష్యం న్యూస్ )మాచర్ల పట్టణంలోని 16వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమం లో 72 వ బూత్ ఇంచార్జ్ సంబోజు వేణు, 16 వార్డులో ఇంటింటికి తిరిగి, టీడిపి సంవత్సర కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం గురించి ప్రజలకు వివరించి, సంక్షేమం కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు సూపరి పాలనలో తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమంను చేపట్టినట్లు తెలిపారు.

## దివ్యాంగులకు ల్యాప్ టాప్, ఫోన్లు అందజేసిన కలెక్టర్, జేసీ



విశాఖపట్టణం, లక్ష్యం ప్రతినిధి జూలై 21 : జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జేసీ కె. మయూర్ అశోక చేతుల మీదుగా దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఐదుగురి దివ్యాంగులకు స్రైన్ ల్యాంగ్వేజ్ ఇన్స్టాల్ చేసిన నాలుగు టచ్ మొబైల్ ఫోన్లను, ఒక ల్యాప్ ట్యాప్ ను అందజేశారు. అభ్యున్నతికి ఉపయోగపడేలా వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని ఈ క్రమంలో కలెక్టర్ సూచించారు. డీఆర్వో భవానీ శంకర్, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ కవిత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేతల ముందస్తు సూచనలు అమలు చేయని అధికారుల నిర్వాకం వల్లే ప్రధాన కూడళ్లు జలమయం...!?

**మున్సిపల్ అధికారుల ఉదాసీనత కావచ్చు , నిర్లక్ష్యం ఏదైనా కావచ్చు , ప్రధాన వ్యాపార కూడళు ,,. విద్యా బోధనలయల ప్రాంతాలు.. జలమయ్యాయి,విద్యార్థులు, వ్యాపారులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురైయ్యారు..**

**పట్టణంలోసంజీవనగర్‌ను ముంచెత్తుతున్న వర్షపు నీరు**

**ఇటీవల మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో సంజీవనగర్ వాసుల సమస్య శాశ్వత పరిష్కారం చేయాలని ప్రత్తిపాటి ఆదేశాలు**



చిలకలూరిపేట జులై 21( లక్ష్యం న్యూస్ )కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పట్టణాభివృద్ధిపై పదేపదే సమీక్ష సమావేశాలు నిర్వహించి మురుగు కాల్వల పై ఉన్న ఆక్రమణలు తొలగించి కాలువల్లో పేరుకుపోయిన షిల్ట్ ను తొలగించి కాలువలు శుభ్రం చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇచ్చిన, మున్సిపల్ అధికారుల ఉదాసీనత కావచ్చు , నిర్లక్ష్యం ఏదైనా కావచ్చు , ప్రధాన వ్యాపార కూడళ్లు. విద్యా బోధనలయల ప్రాంతాలు.. జలమయ్యాయి. పట్టణంలోని 33వ వార్డు సంజీవనగర్ వాసులు ఏళ్ల తరబడి వర్షపునీటి సమస్యతో సతమతమవుతున్నారు. ప్రతి వర్షాకాలంలోనూ ఈ ప్రాంతం వాగును తలపించేలా నీటితో నిండిపోతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైనుంచి వచ్చే వర్షపునీరంతా అక్కడున్న కల్వర్టుల వల్ల సంజీవనగర్‌లోకి ప్రవహిస్తోందని, దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు వాపోతున్నారు. వర్షపునీటితో పాటు పాములు, పురుగులు, చెత్తాచెదారం కూడా ఇళ్లలోకి చేరి ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని సంజీవనగర్ నివాసితులు మాజీమంత్రి శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకెళ్లడం వారు ఇటీవల స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన పట్టణాభివృద్ధి పై జరిపిన సమీక్ష సమావేశంలో ఆ వార్డు కౌన్సిలర్ ఆ సమావేశానికి హాజరు కాకపోయినా స్వయంగా మాజీమంత్రి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సంజీవనగర్ వాసులు పడుతున్న ఇబ్బందుల దృష్టిలో ఉంచుకొని ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం అయ్యేందుకు అంచనాలు తయారు చేసి పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ , ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించడం జరిగింది..

# సాంకేతిక ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థుల సమస్యలు పరిష్క రించాలని ఎస్.ఎఫ్.ఐ ధర్నా.



విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి జులై 21:భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సాంకేతిక ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కాలేజీ యాజమాన్యం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాలేజీ వద్ద ధర్నా చేయడం జరిగింది. గురువారం కాలేజీ విద్యార్థులు కాలేజీ యాజమాన్యం విద్యార్థులపై విధించిన అదనపు ఫీజులను తగ్గించాలని, కాండినేషన్ పేరుతో ఒక్కో విద్యార్థి నుంచి 12 వేలు వసూలు చేయడాన్ని రద్దు చేయాలని, నూతనంగా పెంచిన 20 వేల రూపాయల కాలేజీ బస్సు ఫీజులను తగ్గించాలని, కాలేజీ సీనియర్ విద్యార్థులతో తరగతులు చెప్పించడాన్ని ఆపి అధ్యాపకులను నియమించాలని, బిల్డింగ్ ఫీజు, వివిధ రకాల ఫైన్ ఫీజులను రద్దు చేయాలని, ల్యాబ్ పరికరాలు ఏర్పాటు చెయ్యాలని మరియు మార్పు చేసిన కాలేజీ టైమింగ్స్ ను విద్యార్థులందరికీ అనువుగా మార్చాలని ఆందోళన చేయడం జరిగింది.

యాజమాన్యం సమస్యలు చర్చించి సోమవారం నాటికి పరిష్కారం చేస్తామని చెప్పి తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించడాన్ని జిల్లా కమిటీగా ఖండిస్తున్నామని జిల్లా కార్యదర్శి ఎల్.జె నాయుడు తెలియజేశారు. పోలీసులను ఉపయోగించి ఆందోళన చేస్తున్న విద్యార్థులను బెదిరించి భయభ్రాంతులకు గురి చేసిందని, నిరసన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు పిడి గుద్దులతో దాడి చేయడాన్ని ఖండించారు. తక్షణమే కాలేజీ యాజమాన్యం సానుకూలంగా స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి. అజయ్, జిల్లా ఉపాధ్యక్షులు మౌనిక, ఎం. శశి, నిఖిల్, కూసుమంజలి, నరేష్, సూర్య కిరణ్, ప్రగతి, భరత్ మరియు కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.. అడపా మోహన్ మాదిగ






చిలకలూరిపేట జులై 21 (లక్ష్యం న్యూస్):గుంటూరులోని ఆంధ్ర క్రిస్టియన్ కళాశాల ఏసీకాలేజీ నందు ఈనెల 27వ తేదీన నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శ్యామ్యూల్ జవహర్ సన్మాన కార్యక్రమం పురస్కరించుకొని ఈరోజు విలేకరులు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ మరియు దళిత సంఘాల నాయకులు దళిత ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ మాట్లాడుతూ ఈ నెల 27 జరుగు సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. సన్మానం తో పాటుగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఎస్సీలకు సంబంధించిన వివిధ సమస్యలపై కూడా అర్జీలు తీసుకోవడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లాలోని షెడ్యూల్ కులాలకు చెందిన 59 కులాల వారు వారి వారి సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకురావడం కోసం అలానే చైర్మన్ సన్మానం జయప్రదం చేయడం కోసం తమ వంతు బాధ్యతగా ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ఎస్సీ కమ్యూనిటీ కి చెందినవారు వేలాదిగా తరలి రావాలని పిలుపునివ్వడం జరిగినది.

## జీవన ఎరువుల ఆవశ్యకతను తెలుపుతూ పోస్టర్ ఆవిష్కరణ జిల్లా కలెక్టర్



విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి జూలై 21:'చీడ పురుగుల నుంచి పంటను కాపాడేందుకు దోహదపడే జీవన ఎరువుల ఆవశ్యకతను తెలుపుతూ వ్యవసాయ శాఖ రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ క్రమంలో పలువురు రైతులకు సంబంధిత బయో ఫెర్టిలైజర్స్ ఎరువులతో కూడిన బాటిళ్లను అందజేశారు. వినియోగం, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలని ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. జేసీ కె. మయూర్ అశోక్, డీఆర్వో భవానీ శంకర్, జిల్లా వ్యవసాయ అధికారి అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డు చైర్మన్ టిడిపి కరీముల్లా, నాదెండ్ల మండల సొసైటీ అధ్యక్షులు నల్లమోతు హరిబాబులను సత్కరించిన తూబాడు గ్రామ టిడిపి నాయకులు






చిలకలూరిపేట జులై 21 (లక్ష్యం న్యూస్): మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆశీస్సులతో.. చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నియమితులైన టిడిపి కరీముల్లా ను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గుమల్లి సాంబశివరావు ఆధ్వర్యంలో తుబాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం నాడు ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి శాలవ తో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా నాదెండ్ల మండలం, నాదెండ్ల గ్రామానికి చెందిన నల్లమోతు హరిబాబు రెండవసారి నాదెండ్ల సొసైటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వారికి కూడా శాలువాతో సత్కరించారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నాటి నుండి నియోజవర్గంలో పార్టీ అభ్యున్నతికి విశేషమైన కృషి చేస్తూ అంచలంచెలుగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహకా కార్యదర్శిగా పార్టీకి సేవలందిస్తూ వివిధ నియోజకవర్గాలకు పార్టీ పరిశీలకులుగా సేవలందించి పార్టీ గెలుపుకి కృషి చేసిన కరిముల్లా కు మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆశీస్సులతో మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నియామకం కావడం పట్ల నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారని 4 దశాబ్దాలుగా పార్టీకి నిబద్ధతగా పనిచేసే కరిముల్లా మార్కెట్ యార్డ్ చైర్మన్ గా రైతులకు లబ్ధి చేకూరే విధంగా సేవలందించాలని,భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు, పార్టీకి క్రమశిక్షణతో పని చేస్తే పదవులు వాట అంతట అవే వస్తాయని మన ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఎప్పుడూ చెప్తూ ఉంటారని దానికి నిదర్శనమే నేడు మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా . అదేవిధంగా నాదెండ్ల సొసైటీ అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన నల్లమోతు హరిబాబులే నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ. మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నెల్లూరి సదాశివరావు. తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మురకొండ మల్లిబాబు. తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ అజారుద్దీన్. ఐ టి డి పి నాయకులు మహమ్మద్ రఫీ. తెలుగు యువత నాయకులు షేక్ కరిముల్లా. గోపాలం నాగేశ్వరావు. తన్నీరు పుల్లారావు . తదితరులు ఉన్నారు

# విజ్ఞాన్స్ వర్సిటీలో ప్రారంభమైన "ఇన్నోవేషన్ - ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్" ఎఫ్‌డీపీ




**చేబ్రోలు లక్ష్యం న్యూస్ జులై 21 :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ %-% విజ్ఞాన్ టీబీఐ ఆధ్వర్యంలో ఏఐసీటీఈ మరియు మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్స్ ఇన్నోవేషన్ సెల్‌ల ఆర్థిక సౌజన్యంతో 5 రోజుల పాటు నిర్వహించనున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఆన్ "ఇన్నోవేషన్ %-% ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్"ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 60కి పైగా ఉన్నత విద్యాసంస్థల అధ్యాపకులు ఇందులో పాల్గొన్నారు. వీరు విభిన్న అకాడమిక్ శాఖల నుంచి రావడం విశేషం. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అస్పైర్ టీబీఐ సీఈవో డాక్టర్ బీఎస్.రామక్రిష్ణ మాట్లాడుతూ ఇంటర్‌డిసిప్లినరీ లెర్నింగ్ ప్రాముఖ్యతను వివరించారు. "క్రియేటివిటీ అండ్ ఐడియా జనరేషన్" గురించి వివరించారు. మానసిక అడ్డంకులను ఎలా అధిగమించాలో, కొత్త ఆలోచనలను ఎలా కల్పించాలో అధ్యాపకులకు వివరించారు. సృజనాత్మకత ఒక స్వభావ లక్షణం కాదు %-% అది అభ్యాసం ద్వారా అభివృద్ధి చేసుకునే నైపుణ్యమని తెలియజేసారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన అశోక ఫెలో మరియు ఇన్నోవేషన్ కోచ్ డాక్టర్ రవి చంద్ర రాజు మాట్లాడుతూ సమస్యలపై విద్యార్థుల్లో దృష్టికోణాన్ని పెంపొందించేలా అధ్యాపకులు మారాలని సూచించారు. "విద్యార్థుల్లో వ్యాపార ఆలోచనలను పెంపొందించడం" గురించి వివరించారు. విద్యార్థుల్లో జిజ్ఞాస, సృజనాత్మకత మరియు రిస్క్ టేకింగ్ లక్షణాలను ఎలా ప్రేరేపించాలో వివరించారు. విద్యార్థులు వాస్తవ జీవిత సమస్యలను గుర్తించడంలో అధ్యాపకులు మార్గనిర్దేశం చేయాల్సిన బాధ్యతను ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో చివరగా నిర్వహించిన 'ఇన్నోవేటివ్ వర్క్‌షాప్' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇందులో భాగంగా సృజనాత్మక సాధనాలతో, లాటరల్ థింకింగ్ ప్రక్రియలతో పాల్గొన్నవారు సమస్యలకు వినూత్న పరిష్కారాలు రూపొందించారు. ఇది స్టార్టప్ పర్యావరణంలో ఎదురయ్యే ఒత్తిడి, సమయ పరిమితులను అనుకరించేలా రూపొందించబడింది. కార్యక్రమానికి హాజరైన ఫ్యాకల్టీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని సంప్రదాయ శిక్షణలకంటే చాలా భిన్నంగా, ఎంతో ప్రామాణికంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఐపీఆర్, డిజైన్ థింకింగ్, ఇంక్యుబేషన్ స్ట్రాటజీలు వంటి అంశాలపై వచ్చే సెషన్లతో ఈ ఎఫ్‌డీపీ విద్యాసంస్థల్లో ఆవిష్కరణను వేగవంతం చేయడానికి అధ్యాపకులను సిద్ధం చేస్తుందని, తద్వారా వారు భవిష్యత్ మార్పు దృక్పథంతో ఉన్న యువతలో స్ఫూర్తిని నింపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు కురువృద్ధుడు అచ్యుతానంద్ కన్నుమూత

## - కేరళ ముఖ్యమంత్రిగా సేవలు అందించిన వి.ఎస్.ఏ

**తిరువనంతపురం, జులై 21 :** కేరళ రాజకీయాలలో అసాధారణ పాత్ర పోషించిన మాజీ ముఖ్యమంత్రి, సీపీఎం వరిష్ఠ నేత వి.ఎస్. అచ్యుతానందన్ (101) మృతిచెందారు. గుండెపోటుతో గత నెల 23న తిరువనంతపురంలోని శ్రీచిత్ర ఆసుపత్రిలో చేరిన అచ్యుతానందన్, ఆదివారం ఉదయం చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. వయోభారం, అనారోగ్య సమస్యలతో కొన్నాళ్లుగా ఆయన ఆరోగ్య పరిస్థితి దెబ్బతిన్న విషయం తెలిసిందే.

**రాజకీయ జీవితానికి అంకితమయిన నడక**

అచ్యుతానందన్ భారత రాజకీయ రంగంలో విలక్షణమైన నాయకుడిగా గుర్తింపు పొందారు. సీపీఎం వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన ఆయన, పార్టీకి విశ్వాసం, ప్రజల పట్ల నిజాయితీతో ఓ ఆదర్శవంతమైన నేతగా నిలిచారు. వృత్తిరీత్యా వ్యవసాయ కార్మికుడిగా ప్రారంభించిన ఆయన, ఉద్యోగదారీ క్రమంలో సంఘీభావంతో కార్మిక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు.



**కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, విపక్షనేతగా కీలక పాత్ర**

2006 నుంచి 2011 వరకూ కేరళ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన అచ్యుతానందన్ తన పాలనలో భూ సంస్కరణలు, భ్రష్టాచార నిర్మూలన వంటి కీలక అంశాలపై గట్టిగా పోరాడారు. అంతకుముందు మూడు పర్యాయాలు విపక్ష నేతగా పని చేశారు. తన రాజకీయ జీవితం అంతా ప్రజా ప్రయోజనాల కోసం అంకితమయ్యారు.

**ప్రజల మనసుల్లో చిరస్థాయిగా**

తన నిరాడంబర జీవనశైలి, స్పష్టమైన అభిప్రాయాలు, నిజాయితీ గల రాజకీయ ధోరణితో అచ్యుతానందన్ ప్రజల మన్ననలు పొందారు. ఆయన మృతి పట్ల రాష్ట్ర, జాతీయ స్థాయి నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కేరళ ప్రభుత్వం అధికారికంగా ముగింపు శోక దినంగా ప్రకటించనుంది. 101 ఏళ్ల వయస్సులోనూ ప్రజల కోసం రాజకీయ చైతన్యం కలిగి ఉన్న అచ్యుతానందన్ మరణం దేశానికి తీరని లోటు. ఒక యుగప్రాయ నేత ఈ ప్రపంచాన్ని వీడిన రోజు ఇది. ఆయన సేవలు, ఆదర్శాలు తదుపరి తరం రాజకీయ నాయకులకు మార్గదర్శకంగా నిలుస్తాయి.

# మూడేళ్లలో అమరావతిని పూర్తి చేస్తాం

- వచ్చే మార్చి నాటికి ప్రభుత్వ భవనాల నిర్మాణాలు పూర్తి
- గత ప్రభుత్వం రైతులతో పాటు కాంట్రాక్టర్లను కూడా ఇబ్బంది పెట్టింది
- రెండో దశ ల్యాండ్ పూలింగ్ పై కేబినెట్ సబ్ కమిటీలో చర్చిస్తాం
- నిర్మాణ పనుల పరిశీలన అనంతరం మీడియాతో మంత్రి నారాయణ





**అమరావతి, జులై 21 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** గత ప్రభుత్వం అమరావతి రైతులతో పాటు కాంట్రాక్టర్లను కూడా అనేక ఇబ్బందులకు గురిచేసిందని మంత్రి నారాయణ అన్నారు. అమరావతి నిర్మాణం మూడేళ్లలో ఖచ్చితంగా పూర్తిచేసి తీరుతామని మంత్రి మరోసారి స్పష్టం చేసారు.

ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాలను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేస్తామన్నారు. రాజధానిలో జరుగుతున్న నిర్మాణ పనులను సీఆర్డీఏ ఇంజినీర్లతో కలిసి మంత్రి నారాయణ సోమవారం నాడు పరిశీలించారు.

మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శుల బంగ్లా లతో పాటు ఆలిండియా సర్వీస్ అధికారుల క్వార్టర్ల నిర్మాణ పనులను మంత్రి నారాయణ పరిశీలించారు. ఆయా నిర్మాణాలకు సంబంధించి నిర్మాణ సంస్థల ప్రతినిధులను వివరాలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. మొత్తం కార్మికులు ఎంతమంది పనిచేస్తున్నారు..?, నిర్మాణ పనులకు ఉపయోగిస్తున్న సామాగ్రి, మెషినరీ గురించి అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత నేలపాడులోని ఆలిండియా సర్వీస్ అధికారుల క్వార్టర్ల వద్ద మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.

అమరావతిలో భవనాలు,ట్రంక్ రోడ్లు, సీవరేజి పనులు వేగంగా జరుగుతున్నాయి. ఎల్పీఎస్ లే అవుట్ లలో పనులకు కూడా టెండర్లు పూర్తయ్యాయి. 2014-19 మధ్యలోనే అధికారుల కోసం 4000 ఇళ్ల నిర్మాణానికి టెండర్లు కూడా పూర్తి చేసి నిర్మాణాలు ప్రారంభించామని మంత్రి వెల్లడించారు. అయితే గత ప్రభుత్వం అన్ని పనులను నిలిపివేసిందని విమర్శించారు. తిరిగి పాత టెండర్లు రద్దు చేసి, న్యాయపరమైన చిక్కులు రాకుండా జాగ్రత్తలు తీసుకుని కొత్తగా టెండర్లు పిలిచేందుకు ఆలస్యమైందన్నారు. ప్రస్తుతం రాజధానిలో అన్ని పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. కొన్నిచోట్ల మాత్రం వర్షాల కారణంగా కొంచెం ఇబ్బందులున్నాయన్నారు.

వీటిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లు 12 టవర్లలో 288 ఫ్లాట్లు, ఆలిండియా సర్వీస్ అధికారులకు 6 టవర్లలో మొత్తం 144 ఫ్లాట్లు నిర్మిస్తున్నామని తెలిపారు. అలాగే ప్రిన్సిపల్ సెక్రటరీల కోసం 25 బంగళాలు,సెక్రటరీల కోసం 90 బంగళాలు, మంత్రుల కోసం 35 బంగళాలు, జడ్జిల కొరకు 36 బంగళాలు, నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కొరకు మొత్తం 21 టవర్లలో 1968 ఫ్లాట్లు నిర్మిస్తున్నామని, ఇక గెజిటెడ్ ఆఫీసర్స్ లో టైప్ -1 అధికారుల కొరకు 4 టవర్లలో 384 ఫ్లాట్లు,టైప్ - 2 అధికారుల కొరకు 4 టవర్లలో 336 ఫ్లాట్లు, గ్రూప్ - డి ఉద్యోగుల కొరకు మొత్తం 6 టవర్లలో 720 ఫ్లాట్లు నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

అమరావతిలోని హ్యాపీనెస్ట్ లో మొత్తం 6 టవర్లలో 1200 ఫ్లాట్లు నిర్మాణం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మొత్తం భవనాల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఏఐఎస్ అధికారుల క్వార్టర్లు ఈ ఏడాది డిసెంబర్ లోగా పూర్తిచేస్తామని,ఇతర నిర్మాణాలను వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకు పూర్తి చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. మరోవైపు ఐకానిక్ భవనాల నిర్మాణాలపై కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు, డిజైన్ రూపొందించిన నార్మన్ ఫోస్టర్స్ సంస్థ ప్రతినిధుల మధ్య తుది చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే ఐకానిక్ భవనాల నిర్మాణం కూడా ప్రారంభిస్తామని రాష్ట్ర పురపాలకశాఖామంత్రి పి.నారాయణ వెల్లడించారు.

**డిసెంబర్ నాటికి మెజారిటీ ప్రయివేట్ సంస్థల నిర్మాణాలు ప్రారంభం**

అమరావతిలో ఇప్పటివరకూ మొత్తం 72 సంస్థలకు భూ కేటాయింపులు చేసినట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఆయా సంస్థల ప్రతినిధులతో స్వయంగా సీఎం చంద్రబాబు సమావేశం ఏర్పాటుచేసి అగ్రిమెంట్ లు చేసుకున్నట్లు చెప్పారు. ఆయా సంస్థల్లో మెజారిటీ సంస్థలు ఈ ఏడాది డిసెంబర్ చివరి నాటికి మెజారిటీ సంస్థలు నిర్మాణ పనులు ప్రారంభిస్తాయని, ఆయా సంస్థలు నిర్దేశిత కాలానుగుణంగా నిర్మాణాలు పూర్తిచేస్తాయన్నారు.

**రెండో దశ భూసమీకరణపై కేబినెట్ సబ్ కమిటీలో చర్చిస్తాం**

అమరావతిలో రెండో దశ ల్యాండ్ పూలింగ్ పై కేబినెట్ సబ్ కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి నారాయణ తెలిపారు. కేబినెట్ సబ్ కమిటీలో చర్చించాలా అని గత మంత్రివర్గ సమావేశంలో సీఎం ప్రస్తావించారని. అందుకే కేబినెట్ సబ్ కమిటీలో చర్చిస్తామన్నారు.

కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం మేరకు వచ్చే కేబినెట్ లో భూసమీకరణపై నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు.

# 39వార్డులో కార్యకర్తకు రమణ వైద్యానికి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి 10000 రూపాయలు ఆర్థిక సాయం

**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి జులై 21 :** 39 వ వార్డులో బంధువు రామోలు రమణ వైద్యానికి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ రూ. 10000 మెడికల్ ఖర్చుకు చేయూత అందించారు. 39వ వార్డు అధ్యక్షుడు ముజీబ్ ఖాన్ ద్వారా విషయం తెలుసుకొని సోమవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి సొంత నిధులతో రూ.10,000/- అందజేశారు. ప్రమాదంశాత్తు వెన్నుపూస విరిగి మంచాన పడిన రమణకి సాయం అందించి వాసుపల్లి ధైర్యం చెప్పారు. మెడికల్ పరంగా ఏ సాయం కావాలన్నా తనకు కాల్ చేస్తే అందుబాటులో ఉంటానని వెల్లడించారు. కూటమి లో ఇటువంటి పేదలు ఎంతో మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాసుపల్లి ఆవేదన వ్యక్తం చేశారు. జగనన్న రావాలి రాష్ట్రంలో మార్పు మళ్ళీ మొదలు అవ్వాలని ఆకాంక్షించారు. ఇప్పటికే విసుక్కుపోయిన ప్రజలు చంద్రబాబు చేష్టలకు చి కొడుతున్న ఏమాత్రం సిగ్గు లేకుండా మళ్లీ అదే మోసాలతో ప్రజలను వంచన చేస్తున్నారని వాసుపల్లి ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో, 39వ వార్డ్ ప్రెసిడెంట్ ముజీబ్ ఖాన్, జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భరత్, సౌత్ ముస్లిం మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ మహమ్మద్ యాసిన్ (బాబ్జి ),సౌత్ ఎస్ సి సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యామ్,మాధురి, గంగళ్ల రాంరాజు, సలీమ్, వెంకట్,సత్య, తదితరులు పాల్గొన్నారు



# కే 1,కే 2 కాలనీ ప్రధాన రహదారిలో అడ్డంకులు తొలగించాలి




**మధురవాడ లక్ష్యం ప్రతినిధి జూలై 21 :** కే1,కే2 కాలనీకి వెళ్తున్న ప్రధాన రహదారిలో వేసిన రహదారిని తొలగించాలని మధురవాడ కే1 కే2 కాలనీ ప్రజలు సోమవారం జీవీఎంసీ కార్యాలయం ఎదురుగా ఆందోళన చేపట్టారు గతం లోకి వెళ్తే రైల్వేస్టేషన్ , స్టేషన్ సమీపంలో సేవనగర్ వాసుల ను పునర్వసితలో భాగంగా 2011 సంవత్సరము అప్పటి ప్రభుత్వం కాలనీ నిర్మించి ఇచ్చింది అప్పటినుండి ఈ కాలనీ వాసులకు కొంత ప్రైవేట్ భూభాగం మీదుగా మధురవాడ ప్రధాన రహదారికి తాత్కాలికంగా రాకపోకలు సాగిస్తున్నారు ఆ స్థల యజమాని రోడ్డు స్థలం 42 సెంట్ల భూమిని మాస్టర్ ప్లాన్ విస్తరణలో భాగంగా 2017 లో అప్పటి జీవీఎంసీ కమీషనర్ గా యున్న రామా ఆంజనేయులకి దరఖాస్తు చేసుకున్నారు అది అమలు కాక పోవటంతో స్థల యజ మాని కోర్టు మెట్లుఎక్కి శాశ్వత ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకున్నట్లు చెబు తున్నారు టీడీఆర్ కోసం కలెక్టర్,కమీషనర్ వరకూ అధికారులు క్లియర్ చేసి నప్పటికి ట్రాన్సఫరేబుల్ రైట్స్ ఇంతవరకు స్థల యజమానికి అందకపోవటంతో రెండు రోజులు క్రితం స్థల యజ మాని తన స్థల రహదారిలో స్తంబాలు పాతారు కొంత స్థలం ద్విచక్ర,త్రిచక్ర వాహ నాలకి దారి ఇచ్చినా బస్సు లుకు వెళ్లే దారిలేక కాలనీకు రాకపోకలు ఆగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు కాలనీ ప్రజలు జీవీఎంసీ జోన్ 2 ఎదురుగ అడ్డంకులు తొల గించి రాకపోకలు పునరుద్ధరించాలని ఆందోళన చేపట్టి జోనల్ కమీషనర్ కి వినతి పత్రం సమర్పించారు తమ సమస్యపై తక్షణ హామీ లేనిదే ఆందోళన విరమించేది లేదని అక్కడే కూర్చున్నారు ఈ ఆందోళనకి నాయకత్వం వహిస్తున్న మధురవాడ సీఐటీయూ సెక్రటరీ రాజ కుమార్ మాట్లాడుతూ కోర్టు ఉత్తర్వులు సదరు స్థలం యజమానికి పూర్తి హక్కులు ఉన్నాయని తీర్పు ఇచ్చిన దృష్ట్యా రహదారి రాకపోకలు జరుగకుండా నిరోధిస్తున్నా దని అన్నారు గత కొన్ని నెలలుగా ఇదే సమస్య పై పలు దాపాలుగా ఇచ్చిన వినతులు బుట్టదాఖలయ్యా యని అన్నారు ఇప్పటికైనా సమస్య తీర్చాలంటూ అంత వరకూ కదిలేది లేదంటూ జోనల్ కార్యాలయం ప్రాంగ ణంలో బాధితులు ధర్నాలో కూర్చున్నారు.

# పౌర సేవలకు పురమిత్ర యాప్

**తెనాలి జులై21(లక్ష్యం న్యూస్) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 150 రకాల పౌర సేవలను రాష్ట్ర ప్రజలకు అత్యంత చేరువుగా సులువుగా అందించడానికి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఆధారిత పురమిత్ర అనే యాప్ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ వి ఎం లక్ష్మీపతి తెలిపారు. ఈ యాప్ ప్రతి ఒక్కరి ఫోన్లోని ప్లే-స్టోర్ నందు అందుబాటులో ఉంది. పురమిత్ర యాప్ను ఉపయోగించి ప్రజలు వారి గృహముల నుండి పురపాలక సంఘము నందలి రెవెన్యూ, ప్రజారోగ్యం, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్ విభాగములకు సంబంధించిన వివిధ సేవలైన పన్ను చెల్లింపులు, జనన, మరణ ధృవీకరణ పత్రాలు, వివాహ ధృవీకరణ పత్రాలు ల అన్ని పన్నులకు సంబంధించినచెల్లింపులు ఇందులోనే వినియోగించుకునేలా రూపొందించ బడినది. పురమిత్ర యాప్ను ప్రతి ఒక్కరు, నిరక్షరాసుల సైతం వినియోగించుకునే విధంగా వాయిస్ బేస్డ్ ఫీచర్స్ కూడా ఉన్నందున, పట్టణ ప్రజలు, వార్డులలో పారిశుద్ధ్య నిర్వహణ పై ఎటువంటి సమస్యవున్నా, త్రాగునీటి సమస్య, లైటింగ్ సమస్య ఈ యాప్ నందు సమస్యకు సంబంధించిన ఫోటోను అప్లోడ్ చేసి వాయిస్ మెసేజ్ ద్వారా సమస్యను తెలిపిన సమస్యకు తగిన పరిష్కారమును సమస్య తీవ్రతను బట్టి కనీసం మూడు 3 రోజుల నుండి ముప్పై రోజుల వ్యవధిలో పూర్తి చేయుటకు గాను తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఈ అద్భుతమైన సేవలను పట్టణములోని ప్రతి ఒక్క పౌరుడు వినియోగించుకొని మీ యొక్క అమూల్యమైన సమయమును వృధా చేసుకొనకుండా "పురమిత్ర" యాప్ సేవలను వినియోగించుకోవాలని కొనగలరని పురపాలక సంఘ అభివృద్ధికి మీ వంతు కృషిని అందించాలని కోరారు.

# గర్భస్థశిశులింగనిర్ధారణ పరీక్ష నిషేధిత చట్టసలహా సంఘం సమావేశము



**తెనాలి జూలై 21(లక్ష్యం న్యూస్):** పిసిపిఎన్ డిటియాక్ట్ సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ సలహాసంఘ సమావేశము సోమవారం స్థానిక కొత్తపేటలోని పాత ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలోని జిల్లా ఉప వైద్య శాఖాధికారి కార్యాలయంలో సలహాసంఘ అధ్యక్షులు డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అన్నపూర్ణ ఈ చట్టం గురించి చర్చిస్తూ జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లు,లేబరేటరీలు లింగనిర్ధారణ పై ఎటువంటి వాణిజ్య ప్రకటనలు ఇచ్చిన ఈ చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామన్నారు. తొలివిడత నిబంధనలు ఉల్లంఘిస్తే మూడు సంవత్సరములు జైలుశిక్ష, 50 వేల రూపాయలు అపరాధ రుసుముతో పాటు వైద్యమండలి ధృవీకరణపత్రం. ఐదుసంవత్సరంల పాటు తొలగించబడుతుందని, రెండవసారి కూడా ఉల్లంఘిస్తే ఐదు సంవత్సరంలో జైలుశిక్ష,లక్ష రూపాయల జరిమానా తోపాటు వారి ధ్రువీకరణ పత్రం శాశ్వతంగా వైద్య మండలి నుండి రద్దు చేయబోతుందన్నారు. ఆడపిల్ల అయినా మగ బిడ్డ అయినా ఒకటేనని ఈ రోజుల్లో ఆడపిల్లలకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని వైద్యరంగంలో పారిశ్రామిక రంగంలో అంతరిక్ష రంగంలో కూడా ఆడపిల్లలు రాణిస్తూ తమ ప్రతిభను ప్రపంచవ్యాప్తంగా చాటుచున్నారని కావున ప్రతి తల్లి,తండ్రి ఆడపిల్లను తక్కువ చూపు చూడవద్దనే విషయం తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్లు వినీల్, సురేష్, మానస, వేములప్రియాంక, రెడ్ క్రాస్ సంస్థ కార్యదర్శి ముమ్మనేనిభానుమతి, పెనుగొండవెంకటేశ్వరరావు , నాళంశ్రీమన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# వాన పడితే నీళ్లు ఇంట్లోకి రావాల్సిందే





**(లక్ష్యం ప్రతినిధి కారంపూడి) :** పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని సుమారు 40 నిమిషాల పాటు ఏడ తరపున లేని వర్షం పడటంతో కొన్ని గృహాల్లోకి నీళ్లు వెళ్లిన పరిస్థితి నెలకొంది. గాంధీ బొమ్మ సెంటర్ సచివాలయం - 1 వెనక బజారు మొత్తం ప్రతి ఇంట్లోకి నీళ్లు వెళ్లి ఇబ్బందుల్లో ఉన్న గృహ యజమానులు. ఈ గృహాల యజమానులు మాట్లాడుతూ మాకు వర్షం పడితే ప్రతిసారి ఇంట్లోకి నీళ్లు వచ్చి ఇంట్లో ఉన్న సామాను మొత్తం తడిచి మొత్తం పాడవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక

మంగళవారం 22 జూలై 2025

## బృందానికి నాయకత్వం వహించిన డాక్టర్ కిషోర్ కుమార్.

## పెదనందిపాడు కు చెందిన డాక్టర్ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలోఆఫ్రికా అత్యున్నత శిఖరమైన కిలిమంజారోను అధిరోహించిన అంతర్జాతీయ బృందం




పెదనందిపాడు జులై 21 (లక్ష్యం న్యూస్)తూర్పు ఆఫ్రికాలోని టాంజానియాలో ఉన్న మౌంట్ కిలిమంజారో ఆఫ్రికా ఖండంలోనే అత్యున్నత శిఖరం. దీని ఎత్తు 19,341 అడుగులు (5,895 మీటర్లు) కాగా, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ఫ్రీ స్టాండింగ్ మౌంటైన్ గా గుర్తించబడుతుంది. అలాగే ఇది ప్రపంచ ప్రసిద్ధ సెవెన్ సమ్మిట్స్ లో ఒకటి.గుంటూరు జిల్లా పెదనందిపాడు కు చెందిన ప్రముఖులు. దాసరి శేషగిరిరావు కుసుమాంబ దంపతుల 3 సంతానం. డాక్టర్ దాసరి కిషోర్ కుమార్ యూకే లోని బర్మింగ్ హెూంలో దశాబ్ద కాలం పైగా వైద్య వృత్తి సాగిస్తున్నారు. డాక్టర్ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో భారత్. యునైటెడ్ కింగ్ డమ్. యునైటెడ్ స్టేట్ దేశాల నుండి 18 మంది సభ్యులతో ఈనెల 13 నుండి 20 వరకు 5895 మీటర్ల ఎత్తులో ఉన్న శిఖరాన్ని ఈ అంతర్జాతీయ డాక్టర్ల బృందం విజయవంతంగా అధిరోహించింది.ఈ ప్రయాణంలో చివరి రోజు అర్ధరాత్రి ప్రారంభించి, కోసోవో క్యాంప్ (4870 మీటర్లు) నుంచి 6%-%7 గంటల ప్రయాణం తర్వాత 5895 మీటర్ల ఎత్తులో ఉదయోదయంను చూసారు. ఈ దృశ్యం చూసిన బృందానికి మనసు పులకరించినట్లు తాము పద్ద శ్రమను మరిపించింది. ఆ సమయంలో తాపమానం -12 డిగ్రీల సెల్సియస్ ఉండేది. ఈ ప్రయాణాన్ని సులభతరం చేయడంలో 102 మంది టాంజానియన్ సిబ్బంది మద్దతుగా నిలిచిందని డాక్టర్ కిషోర్ కుమార్ తెలిపారు.వారు గుడారాలు, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేసి, ఆహారం తయారుచేసి ట్రెక్కర్లకు మానసికంగా, శారీరకంగా సహాయం అందించారని వారు పేర్కొన్నారు.ఈ గ్రూప్ ట్రెక్‌లో స్త్రీలకూ సమాన అవకాశం ఇవ్వాలనే లక్ష్యంతో, ప్రారంభ దశలో మహిళా సభ్యులే లీడ్ చేయడంతో వారికి అవసరమైన వేగం, విరామాలకు అవకాశమిచ్చారు. ఈ విధానం బృంద ఐక్యతను పెంపొందించింది.ఈ ప్రయాణం ప్రతి ఒక్కరికి ఒక మైలురాయిగా నిలిచింది శారీరకంగా, మానసికంగా సవాలుతో కూడిన ఈ ప్రయాణం, విజయంతో ముగియడము .వారికే గాక మనకు గర్వకారణం. ఈసందర్భంగా డాక్టర్ కిషోర్ కుమార్ కు వారి కుటుంబ సభ్యులు స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు.

## రత్నాల చెరువు

## సమస్యలను పరిష్కరించాలి



మంగళగిరి జూలై 21(లక్ష్యం న్యూస్)మంగళగిరి పరిధిలోని రత్నాల చెరువులోని శ్రామిక నగర్ భవన ఋషి గుడి ప్రాంతాలలో గత రాత్రి కురిసిన భారీ వర్షాలకు రోడ్లు పై నీరు నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవర ప్రభాకర్ అన్నారు. సోమవారం వర్షపు నీరు నిలవ ఉన్న ప్రాంతాలను సందర్శించి సమస్య పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులతో చర్చిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ లు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా రత్నాల చెరువులో భారీ వర్షాలకు వర్షపు నీరు నివాస గృహాలలోకి చేరడం వలన స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని సంబంధిత అధికారులు సత్వరమే తగు చర్యలు చేపట్టి వారి సమస్యను శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరారు. ఆ ప్రాంతంలో కాంట్రాక్టర్లు మూడు దఫాలుగా రోడ్ల నిర్మాణ పనులు ఎత్తుపల్లాలుగా వేయటం వలన వర్షాలకు వర్షం నీరు పారుదల లేక నివాస గృహాలలోకి వెళ్తుందని వారు తెలిపారు. ఆ ప్రాంత వాసులకు డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం మరొక కారణం అవుతుందని వారు అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ నిర్మించి నివాసగృహాలలోకి వర్షపు నీరు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్న ఆ ప్రాంతంలోని ప్రజలకు అవసరమైన తాగునీరు డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా సచివాలయ సిబ్బంది, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రత్నాల చెరువు శాఖ కార్యదర్శి ఆకురాతి శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు ఉన్నారు.

## గంగమ్మ తల్లికి ఆషాడం సారే...



మంగళగిరి జూలై 21(లక్ష్యం న్యూస్)నవులూరులో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గ్రామ బత్తుల వారి గంగమ్మ తల్లి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తాడికొండలోని బత్తుల వారి గంగమ్మ తల్లి దేవరకు ఆషాడ సారే సమర్పించడానికి మహిళా భక్తులు సారేతో ఊరేగింపుగా బయలుదేరి వెళ్లారు. గ్రామంలో మహిళలు అమ్మవారి పసుపు, కుంకుమలు, పండ్లు, సారే, గ్రామానికి చెందిన బత్తుల నాగరాజు అమ్మవారికి సమర్పించిన ఆవు దూడతో ఊరేగింపు నిర్వహించారు. ఆయా గ్రామ కూడలిలలో అమ్మవారి సారే ఊరేగింపుకు మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో బిందెలతో నీరు వార పోశారు. ఊరేగింపు గ్రామంలోని రుద్రు వారి గంగమ్మ దేవర ఆలయం వరకు ప్రదర్శన నిర్వహించి, అమ్మవారిని దర్శించుకొని, అనంతరం తాడికొండ బత్తుల వారి గంగమ్మ తల్లి దేవర ఆలయంకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు బత్తుల నారాయణ, వెంకటేశ్వరరావు, నాగరాజు, శ్రీనివాసరావు, హరిబాబు, చక్రవర్తి, భాస్కర్, నాగేశ్వరరావు, బిక్షారావు, వెంకటేశ్వరరావు, యాదవ సంఘం నాయకులు రుద్రు శ్రీనివాసరావు, తోట శ్రీనివాస్ బాబు, దేశబోయిన వెంకటరావు, కొల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొ

# రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాల వ్యతిరేకంగా ప్రాతూరులో ర్యాలీ

### యువత డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలి

### మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్తు నాశనం అవుతుంది

### మాదకద్రవ్యాల నివారణకు యువత కృషి చేయాలి

### తాడేపల్లి సీఐ వీరేంద్రబాబు

మంగళగిరి జూలై 21(లక్ష్యం న్యూస్) డ్రగ్స్, గంజాయి మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమ వుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని తాడేపల్లి సిఐ వీరేంద్రబాబు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు సోమవారం

మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని ప్రాతూరులోని టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం స్కూల్, గుడ్ న్యూస్ స్కూల్ విద్యార్థులతో కలసి గంజాయి డ్రగ్స్ మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రాతూరులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రాతూరు లోని ప్రతి బజారు వెలుతూ అవగాహన కల్పించారు అనంతరం ప్రాతూరు రోడ్డు నుంచి కుంచనపల్లి అండర్ పాస్ జాతీయ రహదారి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వీరేంద్రబాబు మాట్లాడుతూ






మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమ వుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని అన్నారు.గంజాయి, డ్రగ్స్ ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కుఅలవాటుపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని, అన్నారు.టీడీపీ తాడేపల్లి తాడేపల్లి మండల అధ్యక్షులు

దాసరి కృష్ణ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగంతో పిల్లల భవిష్యత్ అంధకారంగా మారు తుందని, వాటికి దూరంగా ఉండాలని అన్నారు. టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు యువత జీవితాలను నాశనం చేస్తాయని, వాటిని దరిచేరనీయవద్దని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు ప్రతాప్ కుమార్, షేక్ ఖాజావలి, కూటమి నాయకులు పాటిబండ్ల నరసింహారావు,సంకూరి బ్రిడ్జి రాజు,పాటిబండ్ల వంశీ, గురపు రమేష్. పాటిబండ్ల రాము, ఆలపాటి సాంబశివరావు, ప్రాతూరు బాబురావు, ప్రాతూరు విద్య సాగర్,సంకూరి నాని, ప్రాతూరు జోషి, ప్రాతూరు కోటేశ్వరరావు, సంకూరి దిబయ్య, ప్రాతూరు శ్యామ్, చొక్కా మధు, చొక్కా మధు, చొక్కా సునీల్, బండ్ల శేఖర్, బండ్ల రాజీవ్, కలిపాక శివకుమార్, బొక్క కోటి,ప్రాతూరు సురేష్, కలిపాక నాని, సతీష్, నరేంద్ర, ఆనంద్, దిలీప్, చొక్కా గోవర్ధన్, కోపూరి రామారావు, ప్రాతూరు సుధారాణి, హేమలత, స్కూల్ పిల్లలు, చొక్కా మోహన్ రావు, బట్టు మోహనరావు, ప్రాతూరు చిట్టి, ప్రాతూరు మరియమ్మ, ప్రాతూరు మల్లేశ్వరి, గుడ్ న్యూస్ స్కూల్ పిల్లలు, అంగన్వాడీ టీచర్స్, స్వచ్ఛాలయం స్టాఫ్, మహిళలు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

# మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ఆగస్టు 6న స్థాయి సంఘం సభ్యుల ఎన్నికలు

### నోటిఫికేషన్ జారీ చేసిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి జూలై 21: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నిక ఆగస్టు 6, 2025న నిర్వహించడం జరుగుతుందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ప్రస్తుతం ఉన్న పదిమంది స్థాయి సంఘం కాల పరిమితి పూర్తి ముగియనున్నందున, తదుపరి నూతనంగా పదిమంది స్థాయి సంఘ సభ్యులను ఎన్నుకునేందుకు తేదీ 21.07.2025న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడమైనదని కమిషనర్ తెలిపారు. ఈ నోటిఫికేషను జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లోనూ అన్ని జోనల్ కార్యాలయంలోనూ నోటీస్ బోర్డులలో ఓటర్ల జాబితా మరియు ఎలక్షన్ నోటీస్ ను ప్రచురించడమైనదని తెలిపారు. నామినేషన్ పత్రములను జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో గల కార్యదర్శి విభాగం పని వేళలలో పొందవచ్చునని తెలిపారు. తేదీ 21.07.2025 నుండి 29.07.2025 వరకు ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని అదనపు కమిషనర్ (జనరల్) కార్యాలయము నందు నామినేషన్లు స్వీకరించబడునని తెలిపారు. తేదీ 29.07.2025 సాయంత్రం 5 గంటల వరకు మొత్తం అందిన నామినేషన్ల జాబితాను ప్రచురించబడుతుందని, తేదీ 30.07.2025 ఉదయం 11 గంటల నుండి నామినేషన్ స్క్రూట్నీని చేసిన పిదప అదే రోజు అర్హత గల ప్రామాణికమైన అర్హత కలిగియున్ననామినేషన్ల జాబితాను ప్రచురిస్తామని తెలిపారు. తేదీ 02.08.2025 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు




ఉంటుందని, అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామని తెలిపారు. తేదీ 06.08.2025 ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయం నందు గల సమావేశ మందిరంలో ఎన్నికల ప్రక్రియ మరియు ఓట్ల లెక్కింపు జరుపబడునని, అదే రోజు ఎన్నికల ఫలితాలను ప్రకటిస్తామని కమిషనర్ తెలిపారు.హాలని తాడేపల్లి సిఐ వీరేంద్రబాబు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు సోమవారం

మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని ప్రాతూరులోని టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం స్కూల్, గుడ్ న్యూస్ స్కూల్ విద్యార్థులతో కలసి గంజాయి డ్రగ్స్ మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రాతూరులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రాతూరు లోని ప్రతి బజారు వెలుతూ అవగాహన కల్పించారు అనంతరం ప్రాతూరు రోడ్డు నుంచి కుంచనపల్లి అండర్ పాస్ జాతీయ రహదారి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వీరేంద్రబాబు మాట్లాడుతూ

మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమ వుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని అన్నారు.గంజాయి, డ్రగ్స్ ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కుఅలవాటుపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని, అన్నారు.టీడీపీ తాడేపల్లి తాడేపల్లి మండల అధ్యక్షులు

దాసరి కృష్ణ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగంతో పిల్లల భవిష్యత్ అంధకారంగా మారు తుందని, వాటికి దూరంగా ఉండాలని అన్నారు. టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు యువత జీవితాలను నాశనం చేస్తాయని, వాటిని దరిచేరనీయవద్దని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు ప్రతాప్ కుమార్, షేక్ ఖాజావలి, కూటమి నాయకులు పాటిబండ్ల నరసింహారావు,సంకూరి బ్రిడ్జి రాజు,పాటిబండ్ల వంశీ, గురపు రమేష్. పాటిబండ్ల రాము, ఆలపాటి సాంబశివరావు, ప్రాతూరు బాబురావు, ప్రాతూరు విద్య సాగర్,సంకూరి నాని, ప్రాతూరు జోషి, ప్రాతూరు కోటేశ్వరరావు, సంకూరి దిబయ్య, ప్రాతూరు శ్యామ్, చొక్కా మధు, చొక్కా మధు, చొక్కా సునీల్, బండ్ల శేఖర్, బండ్ల రాజీవ్, కలిపాక శివకుమార్, బొక్క కోటి,ప్రాతూరు సురేష్, కలిపాక నాని, సతీష్, నరేంద్ర, ఆనంద్, దిలీప్, చొక్కా గోవర్ధన్, కోపూరి రామారావు, ప్రాతూరు సుధారాణి, హేమలత, స్కూల్ పిల్లలు, చొక్కా మోహన్ రావు, బట్టు మోహనరావు, ప్రాతూరు చిట్టి, ప్రాతూరు మరియమ్మ, ప్రాతూరు మల్లేశ్వరి, గుడ్ న్యూస్ స్కూల్ పిల్లలు, అంగన్వాడీ టీచర్స్, స్వచ్ఛాలయం స్టాఫ్, మహిళలు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్ .




నరసరావుపేట లక్ష్మి న్యూస్ జూలై 21 ::ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక,ఆస్తి తగాదాలు,మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 98 ఫిర్యాదులు అందాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు.వినుకొండ మండలం దొండపాడు గ్రామానికి చెందిన కొప్పుల కరుణ భర్త ది.18.05.2021 వ తేదీన మరణించడం జరిగింది. ఫిర్యాదికి గల ఇద్దరు కుమార్తెలను వివాహం చేసి పంపించడం జరిగింది. ఫిర్యాదు భర్త చనిపోయినప్పటి నుండి ఫిర్యాదు బావ అయిన కొప్పుల వెంకట్రావు ఏ డాన్ వేధించడమే కాకుండా కొట్టడం మరియు మా తమ్ముడు చనిపోయాడు మీకు ఇల్లు లేదు, మీకు రావల్సిన పొలం కూడా మీకు ఇవ్వమని ఫిర్యాదినీ కొట్టడమే కాకుండా తిట్టినట్లు, అంతట ఫిర్యాది పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టగా ఆమె జోలికి వెళ్లొద్దని చెప్పినప్పటికీ ఫిర్యాదిని చిత్రహింసలకు గురి చేయడమే కాకుండా లొంగ తీసుకోవాలని ప్రయత్నించుచు ప్రతిరోజు త్రాగి వచ్చి నానా దుర్భాషలాడుతున్నట్లు, అంతట భరించలేక ఫిర్యాది తన పుట్టింటికి వెళ్లినట్లు, విధవరాలు పెన్షన్ కోసం ప్రతి నెలా ఒకటవ తారీఖున దొండపాడు వచ్చి పెన్షన్ తీసుకుని దొండపాడు లో ఉన్న తన సొంత ఇంటికి వెళితే ఫిర్యాది బావ ఫిర్యాదుతో నీకు ఏం సంబంధం ఉందని వచ్చావు ఇల్లు నాది పొలం కూడా నీకు ఏమీ ఇవ్వను నీకు దిక్కు ఉన్న వాడికి చెప్పుకోమని కొట్టడమే కాకుండా ఇంట్లో నుండి బయటకు లాగి ఇంట్లో ఉన్న సామాన్లు బజార్లో పడవేసి కొట్టినట్లు కావున ఫిర్యాది బావ అయిన కొప్పుల వెంకట్రావు నుండి తనకు రక్షణ కల్పించి తగిన న్యాయం చేయవలసిందిగా ఈ రోజు శ్రీ ఎస్పీ గారిని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.బెల్లంకొండ మండలం వన్నాయపాలెం గ్రామానికి చెందినటువంటి మేకల సాంబశివరావు తన పిల్లల చదువు నిమిత్తం మరియు వ్యాపారం కోసం నరసరావుపేట వచ్చి ఉంటున్నట్లు,ది.24/12/2023 వ తేదీన %జు2ఎస్త్రశీ% అనే కరెంటు బైకుల కంపెనీ అయిన పంజాబ్ %ూఖఖూూ- జు - ఔశీతీశ్రీస% ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తో వ్యాపారం చేసుకొనుటకు గాను 20,00,000/- రూపాయలు చెల్లించి డీలర్ షిప్ తీసుకున్నట్లు, కొన్ని రోజులు బాగా వ్యాపారం జరిగిన తరువాత గత 8నెలల నుండి ఎలక్ట్రికల్ వాహనాలు సప్లై చేయకుండా ఇదిగో పంపిస్తాము అదిగో పంపిస్తామని చెప్పి పంపించకుండా ఉన్నట్లు, గత నాలుగు నెలల నుండి ఫోన్ కాల్స్ కు కూడా సమాధానం ఇవ్వకుండా కొంతమంది కస్టమర్స్ వద్ద కూడ ఆన్లైన్లో డబ్బులు తీసుకుని నరసరావుపేట షోరూం కి వాహనాలు పంపిస్తామని చెప్పి ఇంతవరకు పంపించకుండా సమాధానం చెప్పనట్లు, అంతట ఫిర్యాది మోసపోయినట్లు గ్రహించి సదరు కంపెనీ వారికి డబ్బులు తిరిగి ఇవ్వమని అడగగా వారు ఎటువంటి సమాధానం చెప్పకుండా ఫోన్లు ఆఫ్ చేసుకున్నట్లు, కావున వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనవలసిందిగా శ్రీ ఎస్పీ గారిని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.నరసరావుపేటకు చెందినటువంటి వీర రాఘవులు నర్సరావు పేట పట్టణానికి చెందిన మాజేటి విజయ్ కృష్ణ అను వ్యక్తికి 20,00,000/- రూపాయలు అప్పుగా ఇచ్చినట్లు, మూడు సంవత్సరాలు దాటినను ఇంతవరకు ఎలాంటి డబ్బులు ఇవ్వకుండా అడిగితే 10రోజులు,20 రోజులు అని కాలయాపన చేస్తూ ఇబ్బంది పెడుతున్నట్లు, ప్రస్తుతం ఫిర్యాది పరిస్థితి ఆర్థికంగా బాగాలేక డబ్బులు అడిగితే ఇవ్వకుండా తిడుతున్నందుకు గాను ఈ రోజు శ్రీ ఎస్పీ గారిని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.

పిడుగురాళ్ల పట్టణం నకు చెందిన రిటైర్డ్ ఎలిమెంటరీ స్కూల్ హెడ్మాస్టర్ జనవరి నెల చివరి వారంలో గూగుల్ నందు స్టాక్ అడ్వైజర్ గురించి సెర్చ్ చేయగా ది.02.02.2025 న ఆజాద్ సింగ్ మరియు సుమత్రా అగర్వాల్ అను వ్యక్తులు రివైవల్ ప్లాన్ అడ్మిన్లుగా ఫోన్లో విడివిడిగా పరిచయం చేసుకొని ఫిర్యాదు వద్ద పెట్టుబడి పెట్టిన దానిపై ప్రతిరోజు 5శాతం నుండి 10 శాతం లాభం తెప్పిస్తామని మోసపూరితంగా ఇరువురు నమ్మ పలికి ఆశ రేకిత్తించి వారు చెప్పిన అకౌంట్ హెూల్డర్ పేర్లు, అకౌంట్ నెంబర్లు, బ్యాంకు పేర్లకు డబ్బులు జమ చేయమని కోరినట్లు, డబ్బులు జమ చేయుటకు కస్టమర్ కేర్ వారు రెండు సెల్ ఫోన్ నెంబర్లు, వ్యక్తి పేరు మరియు బ్యాంకు వివరాలు తెలియజేసినట్లు, రివైవల్ ప్లాంట్ పార్టిస్పెంట్స్ ఏ 360 పేరుతో వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసినట్లు, అందులో ఫిర్యాదును కూడా గ్రూప్ మెంబర్ గా చేర్చుకున్నట్లు, అంతట ఫిర్యాది 11 దఫాలుగా వారు తెలిపిన వ్యక్తులకు 57,20,000/- లు కట్టినట్లు, ఫిర్యాదు డిపాజిట్ చేసిన మరుసటి రోజు నుండి గ్రూపులో ఫిర్యాదు పెట్టుబడికి ఎంత లాభం వచ్చినది ప్రతి రోజు వాట్సఅప్ గ్రూపు మెసేజ్ ద్వారా తెలియజేసినట్లు, ది.07/04/2025 వ తేదీ నాటికి ఫిర్యాదుకి మొత్తం లాభము 49,08,750/- లు వచ్చినట్లు, ఏ ఏ స్టాక్ లు కొన్నది వివరములతో కన్సాలిడేట్ రిపోర్ట్ పంపించినట్లు, ది.07/05/2025 వ తేదీన ఫిర్యాది అసలు పెట్టుబడి మరియు లాభము కలిపి 1,06,28,750/- లు ఫిర్యాదు ఎకౌంటుకు పంపిస్తామని అడ్మిన్ ఆజాద్ సింగ్ మరియు సుమత్రా అగర్వాల్ ఫోన్ ద్వారా తెలిపినట్లు, అదే రోజున ఫిర్యాదిని రివైనల్ ప్లాన్ వాట్సాప్ గ్రూప్ నందు తొలగించినట్లు, అంతట ఫిర్యాది ది.07.05.2025వ తేదీన అనేకమార్లు అడ్మిన్ ఆజాద్ సింగ్ ఫోన్ కు మరియు సుమత్ర అగర్వాల్ ఫోన్ కు మరియు కస్టమర్ కేర్ నెంబర్ %ఎబ% ఫోన్ చేయగా మొదటి రోజున యాప్ మెయింటెనెన్స్ లో ఉన్నదని అందుమూలముగా పేమెంట్ జాప్యమవుతుంది అని తెలిపి తర్వాత రెండు మూడు రోజులు ఫోన్ రింగ్ అయినప్పటికీ అవతలి వ్యక్తులు స్పందించకుండా ఫిర్యాది నంబర్ ను బ్లాక్ చేసినట్లు,కావున ఆజాద్ సింగ్ సుమత్రా అగర్వాల్ కస్టమర్ కేర్ వ్యక్తులు బ్యాంక్ అకౌంట్లకు డిపాజిట్ చేసిన వ్యక్తులు మొత్తం కుమ్మక్కై మోసపూరిత ఉద్దేశంతో పెట్టుబడి పెడితే అత్యధిక లాభాలు సంపాదించి పెడతామని ఫిర్యాదుని ప్రేరేపించి మోసం చేసినందుకుగాను తగిన న్యాయం చేయవలసిందిగా శ్రీ ఎస్పీ గారిని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.

రాజుపాలెం మండలం అంచుల వారి పాలెం గ్రామానికి చెందిన తోట వెంకటేష్ అను అతనికి కెనడాలో ఉద్యోగ అవకాశం వచ్చినట్లు,కెనడా వెళ్ళడానికి వీసా అవసరమైనందున హైదరాబాదు నందు ఉంటున్న ఫిర్యాది బావ అయిన %జు%.జగదీశ్వర రెడ్డి ని సంప్రదించగా అతను హైదరాబాదుకు చెందిన మహమ్మద్ ఖలీల్ ను పరిచయం చేసినట్లు, అంతట మహమ్మద్ ఖలీల్ వీసా ఇప్పించాలంటే 1,50,000/- లు అవుతుందని చెప్పగా ఫిర్యాది దఫాల వారీగా ఫోన్ పే ద్వారా 1,35,000/- లు చెల్లించినట్లు అయితే అతను ఇంతవరకు ఫిర్యాదుకు వీసా ఇప్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు మరియు తప్పుడు కాగితాలు సృష్టించి ఫిర్యాదుని మోసం చేసినట్లు, వీసా ఇప్పించపోతే డబ్బులు తిరిగి ఇవ్వమని ఫిర్యాదు అడుగగా బెదిరిస్తున్నందుకు గాను శ్రీ ఎస్పీ గారిని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహయ సహకారాలు అందించారు.అదే విధంగా దూర ప్రాంతాల నుండి వచ్చే అర్జీదారుల కొరకు పోలీసు అధికారులు భోజన ఏర్పాట్లు చేశారు.

# కండ్లకుంటలో పర్యటించిన ఎమ్మెల్యే జూలకంటి..!

**మోడల్ స్కూల్ వసతులపై ఆరా..!**

**వసతి గృహం ప్రాధాన్యతపై సంప్రదింపులు..!**





వెల్దుర్తి: జులై 21 సోమవారం ( లక్ష్యం న్యూస్ )వెల్దుర్తి మండలం, కండ్లకుంట గ్రామంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సోమవారం పర్యటించారు. స్థానికంగా ఉన్న మోడల్ స్కూల్ ను సందర్శించారు. అనంతరం అక్కడున్న మౌళిక వసతులు, విద్యాబోధనలకు సంబంధించిన తదితర అంశాలను స్కూల్ వైస్ ప్రిన్సిపల్ పాండురంగారావు అడిగి తెలుసుకున్నారు. స్కూల్ ప్రాంగణం, తరగతి గదులను కలయతిరిగి పరిశీలించారు. తాగునీరు, విద్యుత్ కు సంబంధించిన ఇబ్బందులపై ఆరా తీశారు. వసతి గృహం ఏర్పాటుకు కావాల్సిన వసతులు, నిధులు గురించి ఏపీ మోడల్ స్కూల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ దేవానందరెడ్డితో మాట్లాడి.., సాధ్యమైనంత త్వరలో నిధులు కేటాయించి.., వసతి గృహానికి తాగునీరు, విద్యుత్, ప్రహరిగోడ, సోలార్ ఫెన్సింగ్ వంటివి నిర్మించాలని ఆయనను ఎమ్మెల్యే కోరారు.

ఐదేళ్లుగా విద్యార్థుల అవస్థలు..!

2019 నుంచి అప్పటి వైసీపీ ప్రభుత్వానికి మోడల్ స్కూల్లో వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు వినతులు సమర్పిస్తున్నా.. నిమ్మకునీరెత్తినట్లు వ్యవహారించింది. వెల్దుర్తి మండలంలో కీలకంగా ఉన్న ఈ ప్రభుత్వరంగ విద్యా సంస్థకు దాదాపు మండలంలో అన్నీ గ్రామాల నుంచి విద్యార్థులు విద్యనభ్యసించేందు కు సుముఖత వ్యక్తం చేస్తుంటారు. ప్రతి ఏటా 700 మంది విద్యార్థులకు తగ్గకుండా నిండుగా ఉండే ఈ పాఠశాలలో వసతి గృహం అందుబాటు లో లేక 450 మందికి పడిపోయింది. మండలంలో ప్రస్తుతానికి గుండ్లపాడు, గొట్టిపాళ్ల, కేపీగూడెం,గంగలకుంట,మండాది గ్రామాల నుంచి విద్యార్థులు డైలీ సర్వీసు చేస్తున్నారు. అదే హాస్టల్ వసతి కల్పిస్తే.., విద్యార్థుల శాతం ఘననీయంగా పెరిగే అవకాశం ఉందని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. పాఠశాలలో వసతి గృహం ఏర్పాటు చేయాలని ప్రిన్సిపల్ మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డికి విన్నవించగా.. సానుకూలంగా స్పందించిన ఆయన సాధ్యమైన త్వరగా ఏర్పాటుకు ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరుపుతున్నారు. వసతి గృహానికి సంబంధించిన మౌళిక వసతుల కల్పన యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇచ్చిన మాట ప్రకారం మోడల్ స్కూల్ ను స్వయంగా సందర్శించి, వసతి గృహం యొక్క ప్రాధాన్యతను ప్రాజెక్ట్ డైరెక్టర్ దేవానందరెడ్డికి వివరించి, నిధులు కేటాయించాల్సిందిగా ఎమ్మెల్యే జూలకంటి విజ్ఞప్తి చేశారు.

# దాచేపల్లి లో కుండపోత వర్షం

**-గంటపాటు అగకుండా భారీ వర్షం**

**-ఉధృతంగా ప్రవహించిన వాగులు.**

**-ఆనందోత్సహాలలో రైతులు, ప్రజలు.**



దాచేపల్లి, జూలై 21, లక్ష్యం ప్రతినిధి. చాలా రోజుల తర్వాత వరుణుడు కరుణించాడు.జూన్ మొదటి వారంలోనే నైఋతి ఋతు పవనాలు రెండు తెలుగు రాష్ట్రాల్లో విస్తరించినప్పటికీ విపరీతమైన ఎండలు వలన ఋతు పవనాలు ప్రభావం చూపలేదు.దీంతో వర్షం కాలం ప్రారంభమైన సుమారు నెల పదిహేను రోజుల వరకు కూడా కనీసం నెల తడిసే వర్షం పడకపోవడం తో రైతులు తీవ్ర నిరాశ, నిస్పృహ లకు గురై వర్షాలు కోసం ఎదురుచూస్తున్నారు.మరోపక్క జూలై నెలలో కూడా సుమారు 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండటం తో ఉక్కపోత, తీవ్ర ఎండలతో ప్రజలు అల్లాడిపోతు వర్షం కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు.ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం దాచేపల్లి పట్టణం తో పాటు గురజాల నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో సుమారు 40 నిమిషాలు భారీ వర్షం కురిసింది.కుండపోత వర్షం తో గురజాల నియోజకవర్గం లోని దాచేపల్లి, గురజాల మండలాల్లోని పలు వాగుల్లో వర్షపు నీరు ఉధృతంగా ప్రవహించాయి.అధేవిదంగా దాచేపల్లి పట్టణం నడిబొడ్డు లో ఉన్న నాగులేరు కు నీరు చేరాయి.గురజాల పట్టణం గుండా ప్రవహించే దండి వాగు కు కూడా నీళ్ళు చేరాయి.ఒక్కసారిగా కురిసిన భారీ వర్షానికి వాతావరణం చల్లబడటం తో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.ఇప్పటికే వర్షాలు లేక నెలరోజుల పాటు విత్తనాలు వేయడం ఆలస్యం అయి దిగులుగా ఉన్న రైతుల్లో అనందం వెల్లివిరిసింది.రేపటి నుండి ఖరీఫ్ సీజన్ పనులు పూర్తి స్థాయిలో ఉపందుకుఉటాయని పలువురు రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రజల మనిషి లాలం భాస్కరరావు

**సంస్మరణ సభలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**







అనకాపల్లి జిల్లా,రాంబిల్లి, లక్ష్యం ప్రతినిధిజులై 21: ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేసిన లాలం భాస్కరరావు పేరు మీద వచ్చే మూడేళ్లలో స్థానికంగా సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ నిర్మించాలన్న కుటుంబ ఆశయం ప్రశంసనీయమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. రాంబిల్లి మండలం లాలం కోడూరులో సోమవారం నిర్వహించిన భాస్కరరావు ద్వితీయ వర్ధంతి సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. ప్రకాశం జిల్లా నుంచి వచ్చిన తాను 1999లో అనకాపల్లి ఎంపీగా పోటీ చేసినప్పుడు స్థానికేతరుడినని ప్రత్యర్థులు ప్రచారం ప్రారంభించగా, భాస్కరరావు లాలం కోడూరు గ్రామం తరపున దత్తత తీసుకోవడం ద్వారా రాజకీయాల్లో తనకు స్థానికత కల్పించారని పేర్కొన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన భాస్కరరావు ఆశయ సాధనకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. మాజీ ఎంపీ పప్పల చలపతిరావు మాట్లాడుతూ భాస్కరరావు ఈ ప్రాంతాన్ని తెలుగుదేశం పార్టీకి కంచు కోటగా నిలబెట్టారన్నారు. యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ భాస్కరరావు రాజకీయంగా తననెంతో ప్రోత్సహించారని తెలిపారు. ఏపీ రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, మల్లు నాయుడు, డాక్టర్ ఎస్.నరేష్ మాట్లాడుతూ భాస్కరరావు పేద వర్గాలకు అందించిన సేవలను ప్రస్తుతించారు. పలువురు డాక్టర్లను ఈ సందర్భంగా సత్కరించారు. జిల్లా పరిషత మాజీ చైర్ పర్సన్ లాలం భవానీ పాల్గొన్నారు.

# ఈ పండ్లను మీరు ఎక్కడ చూసినా సరే..

# విడిచిపెట్టకుండా తెచ్చుకుని తినండి.. ఎందుకంటే..?



మార్కెట్‌లో మనకు అనేక రకాల పండ్లు దర్శనమిస్తుంటాయి. కొన్ని రకాల పండ్లను చూస్తాం కానీ అవి అందించే ప్రయోజనాలు తెలియవు. అలాంటి పండ్లలో ప్యాషన్ ఫ్రూట్ కూడా ఒకటి. దీన్ని చాలా మంది చూసే ఉంటారు. లోపలంతా గుజ్జు లాంటి నిర్మాణాన్ని కలిగి ఉంటుంది. ఈ పండు నారింజ పండులా అనిపిస్తుంది. ప్యాషన్ ఫ్రూట్ వాస్తవానికి మనకు ఎంతో మేలు చేస్తుంది. దీన్ని తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. శరీరానికి అనేక పోషకాలు లభిస్తాయి. ప్యాషన్ ఫ్రూట్‌ను 100 గ్రాముల మోతాదులో తింటే సుమారుగా 97 క్యాలరీల శక్తి లభిస్తుంది. ఇందులో 73 గ్రాముల మేర నీరు ఉంటుంది. 23 గ్రాముల పిండి పదార్థాలు, 10 గ్రాముల ఫైబర్, ప్రోటీన్లు 2 గ్రాములు ఉంటాయి. స్వల్ప మోతాదులో కొవ్వులు, విటమిన్లు సి, ఎ, బి9, కె, బి2, బి3, బి6లతోపాటు పొటాషియం, ఐరన్, మెగ్నిషియం, ఫాస్ఫరస్, జింక్, కాపర్, సెలీనియం అధిక మొత్తంలో ఉంటాయి. అందువల్ల పోషకాహార లోపంతో బాధపడుతున్నవారు ఈ పండ్లను తింటే ఎంతో మేలు జరుగుతుంది.ప్యాషన్ ఫ్రూట్‌లో అనేక యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. బీటా కెరోటిన్, పాలిఫినాల్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులు తగ్గుతాయి. కణాలు రక్షించబడతాయి. గుండె జబ్బులు, క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చు. ఈ పండ్లలో ఫైబర్ అధిక మొత్తంలో ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్‌ను బయటకు పంపిస్తుంది. ఈ పండ్లను తినడం వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం మెరుగు పడుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. ఈ పండ్లను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు తగ్గాలనుకునేవారు రోజూ ఈ పండ్లను తింటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది.ప్యాషన్ ఫ్రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది కనుక రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తెల్ల రక్త కణాల సంఖ్య పెరుగుతుంది. దీని వల్ల శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. సీజనల్ గా వచ్చే ఇన్‌ఫెక్షన్లతోపాటు దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ పండ్లలో అధికంగా ఉండే పొటాషియం బీపీని నియంత్రిస్తుంది. హైబీపీ ఉన్నవారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లను తింటే కొలెస్ట్రాల్ తగ్గి రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. దీంతో గుండె పోటు రాకుండా అడ్డుకోవచ్చు. గుండెకు ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. ఈ పండ్లలో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. షుగర్‌ను నియంత్రణలో ఉంచుకునేందుకు సహాయం చేస్తాయి. ఈ పండ్లను తింటే విటమిన్ ఎ సమృద్ధిగా లభిస్తుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలు రాకుండా చూస్తుంది. ప్యాషన్ ఫ్రూట్‌ను తినడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. ఇలా ప్యాషన్ ఫ్రూట్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

## అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఎన్.ఏం. ఏం.ఎస్ స్టడీ మెటీరియల్ పంపిణీ



అనకాపల్లి కె.కోటపాడు, లక్ష్యం ప్రతినిధి జూలై 21:అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలం ఏ.కోడూరు గ్రామం లో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ లో 8 వ తరగతి చదువుతున్న విధ్యార్థినీ, విద్యార్థులు కు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్. ఏం.ఏం.ఎస్ స్టడీ మెటీరియల్ 30 మంది విద్యార్థులు కు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏ.శేఖర్ అధ్యక్షత వహించారు. ట్రస్ట్ చైర్మన్ గొ%శీ%ప వెంకట రావు , ట్రస్ట్ సభ్యులు, ఎ. శేఖర్ ( హెచ్ఎం ) ఇతర ఉపాధ్యాయులు, చేతులు మీదుగా విద్యార్థినీ విద్యార్థులు కు ఈ స్టడీ మెటీరియల్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు అంతా ప్రణాళికా బద్దంగా కష్టపడి 100% మార్కులు సాధించి , తల్లిదండ్రులు కు, ఉపాద్యాయులు కు మంచిపేరు తేవాలని కోరారు. హెచ్ఎం ఉపాధ్యాయ సిబ్బంది కలిసి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో బొడ్డు శివ ప్రసాద్ మాస్టార్, సూరెడ్డి బాబురావు వస్టార్, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఎ.వి.ఎస్.ఎన్ మూర్తి, లెక్కల సత్యనారాయణ మాస్టార్, లెక్కల మధు ఇతర ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 349 వినతులు

**ప్రజల నుంచి వినతులు స్వీకరించిన**

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**





విశాఖపట్టణం, లక్ష్యం ప్రతినిధి జూలై 21 ః సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారం వేదిక (పీజీఆర్ఎస్)కు ప్రజల నుంచి వివిధ సమస్యలపై 349 వినతులు అందాయి. వాటిలో అత్యధికంగా రెవెన్యూ విభాగానికి చెందినవి 111, జీవీఎంసీకి సంబంధించి 54, పోలీసు విభాగానికి చెందినవి 15 ఉండగా, ఇతర విభాగాలకు చెందిన ఫిర్యాదులు 169 ఉన్నాయి. ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జేసీ కె. మయూర్ అశోక్, డీఆర్వో భవానీ శంకర్ వినతులు స్వీకరించారు. పీజీఆర్ఎస్ కు ముందు తర్వాత మాట్లాడిన కలెక్టర్ పలు అంశాలపై అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ఫిర్యాదులను వెనువెంటనే ఆన్లైన్ లాగిన్ లో ఒపెన్ చేసి చూడాలని, నిర్ణీత సమయంలో పరిష్కారం చూపాలని ఆదేశించారు. క్రమం తప్పకుండా ఆడిట్ నిర్వహించాలని, కాల్ సెంటర్ ఫీడ్ బ్యాక్ మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. విధిగా సంబంధిత అధికారి ఫిర్యాదుదారుడితో మాట్లాడాల్సిందేనని నిర్దేశించారు. ఫిర్యాదు నమోదైన వారం రోజుల్లోగా ఆన్లైన్ లాగిన్ ఓపెన్ చేసి చూడని విభాగాధికారులు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఈ సందర్భంగా డీఆర్వోకు సూచించారు. టిడ్కో గృహ లబ్దిదారుల నుంచి వస్తున్న వినతులకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, పదేపదే వచ్చే వినతులను లోతుగా పరిశీలించాలని, అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఆర్టీసీలో పని చేసే కొంతమంది డ్రైవర్లు, కండక్టర్ల ప్రవర్తన మార్చుకోవాలని, ప్రయాణికులతో మర్యాదగా మెలగాలని హెచ్చరించారు. పీ-4 మార్గదర్శుల ఎంపిక ప్రక్రియలో జోరు పెంచాలని, నిర్ణీత సమయంలోగా లక్ష్యాలను చేరుకోవాలని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని ఆదేశించారు.

## కాంగ్రెస్ కార్యాలయంలో మల్లిఖార్జున ఖర్గే గారి జన్మదిన వేడుకలు



విజయవాడ, జులై 21 (లక్ష్యం ప్రతినిధి) : అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే జన్మదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం ఆంధ్రరత్న భవన్‌లో కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు వి.గురునాధం, కొలనుకొండ శివాజీ, శ్రీమతి షేక్ ఖుర్షిదా,నరహరశెట్టి నరసింహరావు, మీసాల రాజేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO